

సోమవారం 14 జూలై 2025 https://www.telugudesam.org



# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



కుంభమేళాకు దీటుగా గోదావరి పుష్కరాలు

4

# సింగపూర్‌కు సీఎం టీం



- 26 నుంచి 30 వరకు పర్యటన
- వెంటవెళ్లనున్న లోకేశ్, భరత్, నారాయణ
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా
- సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి విధానాల మార్పిడి లక్ష్యం

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ప్రధాన అజెండాగా ఈనెల 26నుంచి 30వరకు సీఎం చంద్రబాబు ప్రత్యేక బృందంతో పర్యటించనున్నారు. రాజకీయ, వ్యవస్థీకృత, వ్యాపార వర్గాలతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్‌తోపాటు అధికారులు వెళ్లనున్నారు.

2

## విలక్షణత.. ఆయన ప్రత్యేకత



విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు ఆదివారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన పార్థివదేహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోట శ్రీనివాసరావు మృతి బాధాకరమంటూనే.. సినీపరిశ్రమకు ఆయన ఎనలేని సేవలందించారని కొనియాడారు. "ఆయనతో నాకు సన్నిహిత అనుబంధముంది. 1999లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్డీయే కూటమి నుంచి భాజపా తరపున ఎమ్మెల్యే అయ్యారు. ఎంతో ప్రజాసేవ చేశారు. ఆయన ఒకే సీన్‌లో ఏడిపించగలరు, భయపెట్టగలరు. అలాంటి విలక్షణ నటన కోట సొంతం" అని సీఎం చంద్రబాబు జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

- వివరాలు 3 లో..

## ఏపీకి ఓడీఓపీ అవార్డుల పంట

- రాష్ట్రానికి 10 ఓడీ-ఓపీ అవార్డులు
- 7 చేనేత, హస్తకళల్లో.. రెండు సేద్యం రంగంలో
- రాష్ట్రాల విభాగంగా మరో అవార్డుకు ఎంపిక
- నేడు న్యూఢిల్లీలో అవార్డుల ప్రదానం
- మరిన్ని ఉత్పత్తులకు ఓడీఓపీ గుర్తింపునకు కృషి
- ఆగస్టునుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం
- అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులూ విడుదల
- రాష్ట్రంలో మరిన్ని ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి



5

## అమరావతి పేదలకు పించన్ల పునరుద్ధరణ

3

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

4



### ఓటరు జాబితాల సమగ్ర సవరణ?

దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం కసరత్తు

జాతీయం పేజీలో



### గోల్డెన్ చాసిస్‌తో డేటా డౌన్‌లోడ్

విమాన ప్రమాద దర్యాప్తులో దీనిదే కీలక పాత్ర



### 'ఉప్పు'తోనే పెద్ద ముప్పు

మోతాదు మించిదే ప్రమాదమేనంటున్న ఐసీఎంఆర్



జగన్ లక్ష్యం..

## అల్లర్లు సృష్టించడమే..!

4

- వైసీపీ వైఖరిపై మంత్రి కొల్లు ఆగ్రహం



వైసీపీ అసమర్థ విధానం..


## విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం

2

- ఇంధన మంత్రి గొట్టిపాటి ధ్వజం

# సింగపూర్‌కు సీఎం టీం

- 26 నుంచి 30 వరకు పర్యటన
- వెంటవెళ్లనున్న లోకేశ్, భరత్, నారాయణ
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా
- సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి విధానాల మార్పిడి లక్ష్యం



అమరావతి (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ప్రధాన అజెండాగా ఈనెల 26నుంచి 30వరకు పర్యటించనున్నారు. రాజకీయ, వ్యవస్థీకృత, వ్యాపార వర్గాలతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, అధికారులు కాటమనేని భాస్కర్, ఎన్ యువరాజ్, కార్తికేయ మిశ్రా, కె కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డునుంచి సాయికాంత్ వర్మ ఉంటారు.

రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను ఆకర్షించడం, అంతర్జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను విస్తరించడమే సీఎం టీం ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. పర్యటనలో ప్రధానంగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో సమావేశమైన ఏపీకి ఆహ్వానించడంతో పాటు, ఏపీ సర్కారు రూపొందించిన పాలసీనలను వివరించి పెట్టుబడులను ఆకర్షించే అంశాలపై చర్చించే అవకాశం కనిపిస్తోంది. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపార సంస్థల డెలిగేట్లతో సీఎం టీం భేటీలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. రాష్ట్రంలోవున్న పెట్టుబడి అవకాశాలను వివరించడం.. ఏపీ ప్రభుత్వం అందిస్తున్న విస్తృత ప్రోత్సాహకాలను వివరిస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం, స్పేస్ రంగం, మౌలిక సదుపాయాలువంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు చురుకుగా ప్రయత్నించనున్నారు.

**సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి విధానాల మార్పిడి లక్ష్యం**

రాష్ట్ర విభజన తర్వాత ఆర్థికంగా పునరుద్ధరణలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు విదేశీ పర్యటనలను కార్యాచరణగా మలచుకున్నారు. గతంలో విదేశీ పర్యటనల ద్వారా పెట్టుబడులు సాధించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సఫలమయ్యారు. అలాగే, సింగపూర్ పర్యటన ద్వారా ఆ దేశంతో సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు, అక్కడి అభివృద్ధి మోడళ్లను కూడా అధ్యయనం చేసి.. రాష్ట్రంలో అమలు చేసే అవకాశాలున్నాయి. ఇది రాష్ట్రానికి ఆర్థిక ప్రగతితో పాటు, సాంకేతిక మార్గదర్శకత్వాన్ని కూడా కల్పించనుంది. అలాగే, నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనతోపాటు భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవడం తదితర అంశాలపై చంద్రబాబు సారథ్యంలోని బృందం.. సింగపూర్‌లోని వివిధ రంగాల ప్రముఖులతో చర్చించే అవకాశాలు ఉన్నాయి. పర్యటన వివరాలను తెలుపుతూ.. పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

**రాజధాని ఒప్పందాలపై చర్చిస్తారా?**

2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత.. రాష్ట్ర రాజధానిగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, వెలగపూడి తదితర 29 గ్రామాలను ఎంపిక చేసింది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం అప్పటి సీఎం చంద్రబాబు... నాటి సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నారు. తిరిగి 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీని ప్రజలు గెలిపించడంతో.. గద్దెనెక్కిన జగన్ 'రాజధాని అమరావతి'ని నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష నేతగా రాజధాని అమరావతికి మద్దతు ప్రకటించిన జగనే.. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మాట, మడం రెండూ తిప్పేశారు. ఏపీకి మూడు రాజధానులంటూ అసెంబ్లీ సాక్షిగా కొత్తపాట అందుకోవడంతో.. టీడీపీ ప్రభుత్వం, సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ వెనక్కిపోయాయి. జగన్ ప్రకటనతో రాజధాని అమరావతికి భూమిలిచ్చిన రైతులు ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేపట్టారు. ప్రజలపట్ల నాటి జగన్ ప్రభుత్వం అత్యంత కర్కశంగా వ్యవహరించింది. తిరిగి 2024లో అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా విజయం సాధించాయి. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువుదీరిన క్రమంలో రాజధాని అమరావతి పనులు మళ్లీ పరుగందుకున్నాయి. అటు కేంద్రం అందిస్తోన్న సహకారంతో రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతోన్న సమయంలో.. సీఎం చంద్రబాబు తన కేబినెట్ సహచరులతోపాటు ఉన్నతాధికార ప్రతినిధి బృందంతో సింగపూర్ పర్యటనకు శ్రీకారం చుట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**ఈలోగా ఢిల్లీ టూర్‌కు సీఎం..**

ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు ఢిల్లీకి పయనమవుతున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా కేంద్రంలోని పెద్దలను కలిసి రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులను వివరించి.. కేంద్ర గ్రాంట్లపై చర్చించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయలతోపాటు, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్‌తో సీఎం చంద్రబాబు సమావేశాలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చించనున్నారు. 15న మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతో ముఖ్యమంత్రి వరుసగా భేటీ అవుతారు. 16న కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో ప్రత్యేకంగా భేటీ అవుతారు. ఇతర కార్యక్రమాలు సైతం ముగించుకుని.. 17న ఉదయం 9.30కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి చేరుకుంటారు.

## వైసీపీ అసమర్థ విధానం..

# విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం

- విద్యుత్ శాఖపై రూ.1.3 లక్షల కోట్ల భారంమోపారు
- భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు
- వైసీపీ ఒక్క మెగావాట్ విద్యుదుత్పత్తి చేయలేదు
- ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉద్ఘాటన

బద్వేల్ (చైతన్య రథం): భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదని రాష్ట్ర ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో విద్యుత్ శాఖపై వైసీపీ ప్రభుత్వం రూ.1.3 లక్షల కోట్లకుపైగా భారాన్ని మోపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సోలార్ ఎనర్జీ 7 వేల మెగావాట్లు ఉత్పత్తి చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క మెగావాట్ విద్యుత్తు కూడా ఉత్పత్తి చేయలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, రాయలసీమ ప్రాంతం గ్రీన్‌ఎనర్జీకి అనువైన ప్రదేశమని తెలిపారు. రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులను తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈమేరకు స్పష్టం చేశారు. సీమలో పెట్టుబడులు రావడం కారణంగా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి కోరారు.



**విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష...**

బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలో జరుగుతున్న ఆర్డీఎస్‌ఎస్ పనుల్లో పురోగతిపై అధికారులతో చర్చించారు. అలాగే జిల్లాలో సబ్‌స్టేషన్ల నిర్మాణం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో లో–ఓల్టేజీ సమస్యలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు పగటిపూటనే 9 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు. గృహాలకు, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు మంత్రి గొట్టిపాటి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**'సుపరిపాలనలో తొలిఅడుగు'లో మంత్రి గొట్టిపాటి**

బద్వేల్ నియోజకవర్గంలోని బాలాయపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతీ హామీని అమలు చేస్తున్నామని, ఇప్పటికే దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లను అర్హులైన లబ్ధిదారులకు అందిస్తున్నట్టు మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా తల్లికి వందనం పథకం కోసం ఒక్కరోజే ప్రజల ఖాతాల్లో సుమారు రూ.10 వేల కోట్లు జమ చేశామన్నారు. ఆగస్టు 15నుంచి ఉచిత బస్సు పథకం అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

## విలక్షణత.. ఆయన ప్రత్యేకత





సినీనటుడు కోట శ్రీనివాసరావు పార్థివ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న - సీఎం చంద్రబాబు నాయుడు. కుటుంబీకులను పరామర్శిస్తున్న దృశ్యం

**కోట పార్థివదేహం వద్ద చంద్రబాబు నివాళి - ఫిల్మ్‌నగర్‌లో కుటుంబ సభ్యులకు పరామర్శ**

హైదరాబాద్ (చైతన్యరథం): ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు మృతి చాలా బాధాకరమన్నారు. సినీపరిశ్రమకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. నటన అంటే ఏవిధంగా ఉండాలో.. 40 ఏళ్లపాటు నటించి చూపించారని వ్యాఖ్యానించారు. "ఆయనతో నాకు సన్నిహిత అనుబంధముంది. 1999లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్డీయే కూటమి నుంచి భాజపా తరపున ఎమ్మెల్యే అయ్యారు. ఎంతో ప్రజాసేవ చేశారు. ఆయన ఒకే సీన్‌లో ఏడిపించగలరు, భయపెట్టగలరు. అలాంటి విలక్షణ నటన కోట సొంతం. తెలుగుతోపాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 750 సినిమాల్లో నటించారు. పద్మశ్రీ, 9నంది అవార్డులు రావడానికి ఆయన కృషి, ప్రతిభే కారణం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని చంద్రబాబు తెలిపారు.

# ప్రేక్షక హృదయాలు గెలుచుకున్న నటుడు

**కోట మృతిపట్ల గవర్నర్, మంత్రుల సంతాపాలు**

అమరావతి (చైతన్య రథం): సినీనటుడు, మాజీ ఎమ్మెల్యే కోట శ్రీనివాసరావు మృతిపట్ల రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సంతాపం వెలిబుచ్చారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై విభిన్న పాత్రలతో ప్రేక్షకుల హృదయాలు గెలుచుకున్న నటుడిగా కోటను అభివర్ణించార. కోట శ్రీనివాసరావు నటన తరతరాలకు ప్రేరణగా నిలుస్తుందని కొనియాడుతూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**పాత్రలకు జీవం పోసిన నటుడు: లోకేష్**

ప్రముఖ సినీ నటుడు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతిపట్ల విద్యా శాఖామంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారన్నారు. విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని, ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 1999లో విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ప్రజాసేవతోనూ మంచి నాయకుడిగా పేరు సంపాదించుకున్నారని నివాళి అర్పించారు. 'ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అంటూ కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నారా లోకేష్ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**ఆయన మరణం బాధాకరం: దుర్గేష్**

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. తన వైవిధ్యమైన నటనతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో అభిమాన కోట కట్టుకున్న గొప్ప నటుడు కోట శ్రీనివాస రావు అంటూ నివాళి అర్పించారు. కోట కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. ఆయన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రార్థించారు.

**ఆయన కోసమే పాత్రలు: జనార్ధన్ రెడ్డి**

వైవిధ్యభరితమైన నటనతో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, కమెడియన్‌గా తెలుగు తెరపై ఎన్నో మరపురాని పాత్రలు పోషించిన గొప్ప నటుడు కోట శ్రీనివాసరావు అని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. విలక్షణ నటులు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ.. తెలుగు భాష, యాస, మాండలికాలతో వెండితెరపై విలనిజానికి కొత్త భాష్యం చెప్పిన కోట కోసమే పాత్రలు పుట్టుకొచ్చాయని అన్నారు. కోటా శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి జనార్ధన్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు.

**తెలుగు సినీ ప్రపంచానికి తీరని లోటు: అనగాని**

40 ఏళ్లపాటు కళామతల్లికి చిరాస్మరణీయ సేవలు అందించి.. 750కి పైగా చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలు పోషించి సినీ ప్రియులను రంజింప చేసిన సీనియర్ నటుడు కోట శ్రీనివాస రావు మరణం తెలుగు సినీ ప్రపంచానికి తీరని లోటని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తెలుగు సినిమాలో విలనిజానికి కొత్త ఒరవడి సృష్టించిన నటుడిగా అభివర్ణిస్తూ.. కోట మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

**నటుడూ, నాయకుడు కూడా: సత్యకుమార్**

వైవిధ్యభరితమైన నటనతో తెలుగు తెరపై మరపురాని పాత్రలు పోషించిన నటుడు కోట మరణం.. తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటేనని వైద్యా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. నటనతోపాటు, 1999లో బిజెపి విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజాసేవకూ పూనుకున్న కోట మరణం బాధాకరమన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సత్యకుమార్, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## అమరావతి పేదలకు

# పింఛన్ల పునరుద్ధరణ

**రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు లబ్ది**

అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్‌ను పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని గ్రామాల్లోని 1,575 కుటుంబాలకు పింఛన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. వైకాపా ప్రభుత్వం ఈ పింఛన్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన మంత్రిమండలి భేటీలో పింఛను పునరుద్ధరణకు ఆమోదం లభించడంతో.. రాజధాని నిర్మాణంలో జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలకు పింఛన్లను మంజూరు చేస్తూ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో జరిపిన ఇంటింటి సర్వే ఆధారంగా 1,575 కుటుంబాలు పింఛన్లకు అర్హులుగా గుర్తించారు. మరోవైపు నేలపాడులో ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ పెండింగ్ పనుల పూర్తికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రూ.524.70 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. 18 టవర్లలో 492 అపార్ట్‌మెంట్ యూనిట్ల నిర్మాణం జరుగుతోంది.



# సెల్ఫ్ సర్టిఫికేషన్‌లో మార్పులు

**భవన నిర్మాణ రంగానికి ప్రోత్సాహకంగా ప్రభుత్వ ఉత్తర్వులు**



అమరావతి (చైతన్య రథం): భవన నిర్మాణ రంగాన్ని మరింత ప్రోత్సాహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భవన నిర్మాణాల్లో సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్‌లో పలు మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఐదు అంతస్తులలోపు నిర్మాణాలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమల్లో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ప్రభుత్వం మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకుంది. గతంలో వైట్ కేటగిరీ పరిశ్రమలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమలు చేయని ప్రభుత్వం.. తాజా ఉత్తర్వుల్లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతించిన వైట్ కేటగిరీ పరిశ్రమలకు సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం అమలు చేస్తూ మార్పులు చేసింది. 500 చదరపు మీటర్లలోపు విస్తీర్ణంలో నిర్మించే వైట్ కేటగిరీ పరిశ్రమలకు దీన్ని వర్తింపజేసింది. భవన నిర్మాణ అనుమతుల్లో ఆక్రమాల నివారణతోపాటు జాప్యం తగ్గించడం, అవినీతికి ఆస్కారం లేకుండా కొత్త నిబంధనలు జారీ చేసింది.

# 'స్పేస్ పాలసీ' ప్రకటించిన ఏపీ

అమరావతి (చైతన్య రథం): ఏపీ ప్రభుత్వం స్పేస్ పాలసీని ప్రకటించింది. ఐదేళ్లపాటు అమలులో ఉండేలా మార్గదర్శకాలు జారీ చేసింది. స్పేస్ పాలసీ అమలుకు ఏపీ స్పేస్ సిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారుల్ని ఆదేశించింది. అంతరిక్ష ప్రాజెక్టుల విషయంలో పెట్టుబడిదారులకు ఈ కార్పొరేషన్ సాయం చేస్తుందని వెల్లడించింది. మౌలిక వసతుల అభివృద్ధి, స్టార్టప్ నిధులు, పెట్టుబడులను ఆకర్షించాలని.. దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకోవాలని కార్పొరేషనుకు నిర్దేశించింది. శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో స్పేస్ సిటీలు ఏర్పాటు చేస్తామని పేర్కొంది. భూ కేటాయింపు, దరఖాస్తుల పరిశీలనకు కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

# గెయిల్, అంబికాకు భూ కేటాయింపులు రద్దు



అమరావతి (చైతన్య రథం): ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలో పలు సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల బృందం సిఫార్సు మేరకు ఈ కేటాయింపులు చేసింది. గెయిల్, అంబికా సంస్థలకు గతంలో ఉన్న భూ కేటాయింపులను రద్దు చేసింది. 6 సంస్థలకు ఇచ్చిన భూములపై సవరణలు చేసి మళ్లీ కేటాయించడంతోపాటు కొత్తగా 7 సంస్థలకు 32.4 ఎకరాలు 60 ఏళ్ల లీజు ప్రాతిపదికన కేటాయిస్తున్నట్టు వెల్లడించింది. భాజపా కార్యాలయానికి రాజధానిలో 2 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## పేద ప్రజల సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం



**- వ్యవసాయ మంత్రి అచ్చెన్న వెల్లడి**

**- 15మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ**

విజయవాడ (చైతన్య రథం): పేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తోందని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుగారు అన్నారు. ఈమేరకు ఆదివారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నందిగాం మండలం దిమ్మిడిజోల గ్రామానికి చెందిన 15మంది లబ్ధిదారుకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కడతామని నమ్మించి కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. పేదల కల నేరవేర్చలేకపోయారని దుయ్యబట్టారు. నియోజకవర్గపరిధిలో అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు గర్తించమని అధికారులను ఆదేశించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతగూడు కల నెరవేర్చడమే లక్ష్యమని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి, సోమేశ్వరరావు, తెలుగు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంభమేళాకు దీటుగా

# గోదావరి పుష్కరాలు

**- మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్య రథం): మహా కుంభమేళాకు దీటుగా గోదావరి పుష్కరాలు నిర్వహించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని.. అందుకు తగ్గట్టుగా శాఖలన్నీ సమన్వయపర్చుకుంటూ ముందుకెళ్లాలని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఆదివారం పాలకొల్లులో వివిధ శాఖల అధికారులతో మంత్రి నిమ్మల సమావేశం నిర్వహించారు.

గోదావరికి 2027 జూలై 23నుంచి ఆగస్టు 3 వరకు పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.. పవిత్ర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి ఇప్పటినుంచే శాఖలన్నీ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఇరిగేషన్, పంచాయితీరాజ్, మున్సిపల్, ఎండోమెంట్, టూరిజం, ఆర్అండ్బి, ఫిషరీస్, సివిల్ సప్లయిస్, హెూం.. ఇలా శాఖలన్నీ తరచూ సమన్వయ సమావేశాలు జరుపుకుంటూ ప్రణాళికబద్ధంగా ముందుకెళ్ళాలని సూచించారు.

రెండేళ్ల వ్యవధి ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సూచన మేరకు ఇటీవలనే రాజమండ్రిలో పుష్కరాల సన్నాహక సమావేశం నిర్వహించామని, 2003లోను 2015లోనూ గోదావరి పుష్కరాలు నిర్వహించే భాగ్యం ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. పుష్కరాల నిర్వహణలో అపార అనుభవమున్న ముఖ్యమంత్రి సారథ్యంలో.. పవిత్ర కార్యాన్ని ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. ఇటీవల జరిగిన ప్రయాగరాజ్ మహా కుంభమేళ అనుభవ పాఠాలు, సమర్థ నిర్వహణ మనకు ఆలంబనే అంటూ.. 2015 గోదావరి పుష్కరాల్లో 117 కోట్లతో పనులు చేపట్టి.. రాజమండ్రి రూపురేఖలే మార్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. పుష్కరాల నిర్వహణకు ప్రాథమిక పనుల్లో భాగంగా –తూర్పు గోదావరిలో 3625 మీటర్ల పొడవున 145 ఘాట్లను, పశ్చిమగోదావరి జిల్లాలో 2,452 మీటర్ల పొడవున 98 ఘాట్లను గుర్తించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.



# వైసీపీ లక్ష్యం.. అల్లర్లే!

**● రాష్ట్రంలో అరాచకాలకు వైసీపీ ప్రణాళిక**

**● జగన్ కుట్రలను ప్రజలు ఉపేక్షించరు..**

**● ఐదేళ్ల రక్తదాహం ఇంకా తీరలేదా..?**

**● కూటమి సంక్షేమాన్ని చూసే వైసీపీ ఏడుపు**

**● వైసీపీ వైఖరిపై మంత్రి కొల్లు ధ్వజం**



మంగళగిరి (చైతన్య రథం): పేర్ని నాని వీడియోతో వైకాపా కుట్రలు భగ్నమయ్యాయని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడలో సభ పేరుతో కులాల మధ్య అలజడులు సృష్టించేందుకు వైకాపా నేతలు ప్రణాళికలు సిద్ధం చేశారని ధ్వజమెత్తారు. ఆడబిడ్డలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయటం సిగ్గుచేటన్న మంత్రి.. గుడివాడలో ఘర్షణలు పక్కా ప్రణాళికతోనే జరిగాయన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డైరెక్షన్‌లో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని, కుట్రపూరితమైన కార్యక్రమాలు చేయడానికి పూనుకుంటున్నారని మంత్రి కొల్లు ధ్వజమెత్తారు. 'ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటే భయపడేలా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీలను రెచ్చగొట్టాలని చూస్తున్నారు. కృష్ణా జిల్లా జెడ్పీ ఛైర్మన్ కారును వదిలేశామని, కానీ తర్వాత ఆమె కావాలని వెనక్కి వచ్చి పోలీసుల్ని, తెలుగుదేశం పార్టీ నాయకుల్ని దుర్భాషలాడారని స్థానికులు చెబుతున్నారు. తిరగబడితే దాన్ని టీడీపీ నాయకత్వానికి అంటగట్టాలని చూశారు. రాష్ట్రమంతా భగ్గుమనిపించాలని చూసి వైసీపీలు అడ్డంగా బుక్కయ్యారు' అని మంత్రి స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రభుత్వంపై బురదజల్లాలన్న వైసీపీ ప్రయత్నాలు ముందుకు సాగవని మంత్రి హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుంటే.. వైసీపీ నేతలు రాష్ట్రాన్ని ఎలా రావణకాష్టంలా మార్చాలో కుతంత్రాలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాక్షస మూకలకు రాక్షస ఆలోచనలే వస్తాయని పేర్ని నాని తన వ్యాఖ్యలతో నిరూపించాడని ధ్వజమెత్తారు. 'జగన్‌రెడ్డి ఒక దళిత వృద్ధుడిని కారుతో తొక్కించి చంపేసి.. రప్పా రప్పా నరుకుతామంటుంటే.. రెండురోజుల క్రితం పేర్ని నాని పామర్రు సభలో 'చీకట్లో కన్ను కొడితే నరికేయాలి.. పొద్దున్నే అందరితో కలిసి వచ్చి పరామర్శించాలి' అన్నాడంటే వైసీపీ ఆలోచనలు ఎంత దుర్మార్గంగా ఉన్నాయో అర్థం చేసుకోవాలన్నారు. జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని, అధికారంలో ఉన్నా లేకున్నా చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రాభివృద్ధినే కాంక్షించారని కొల్లు గుర్తు చేశారు. గుడివాడలో సభ ఏర్పాటు పేరిట రాద్ధాంతం చేయడం వైసీపీ పైశాచికత్వానికి నిదర్శనమంటూనే.. బీసీ మహిళను అడ్డం పెట్టుకుని ఆ ప్రాంతంలో కుట్ర చేసి.. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు రెచ్చగొట్టాలని ప్రయత్నించడం వారి నీచ రాజకీయానికి పరాకాష్టగా అభివర్ణించారు. 'వైసీపీ నాయకులకు మానవత్వం లేదు, గుడివాడలో రాద్ధాంతం సృష్టించిన మహిళ ఆడబిడ్డ అయి ఉండి ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. వైసీపీ నాయకుల ప్రవర్తన, ఆలోచనా విధానాలు దారుణంగా ఉన్నాయి. బూతులు, రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారు. 151నుంచి 11కు పడిపోయినా బుద్ధి రాలేదు. దుర్మార్గపు చర్యలకు పాల్పడితే.. రాష్ట్రంలో వైసీపీ ఉనికి లేకుండా పోవడం ఖాయం. 2019 నుంచి 2024 వరకు ప్రజలపై దాడులు చేశారు, ఇబ్బందులు పెట్టారు. ప్రజలు ఇంకా వైసీపీ చేసిన గాయాలు మర్చిపోలేదు. వైసీపీ నాయకులు దీన్ని కప్పిపుచ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలించవని గుర్తెరగాలి' అని కొల్లు భావోద్వేగంతో హెచ్చరించారు. 'సొంత బాబాయిని గొడ్డలి వేటుతో లేపేసి.. డ్రామాలమీద డ్రామాలాడి.. హత్యా రాజకీయాలకు పాల్పడిన మీరు మనుషులేనా? మానవత్వం ఉందా? జగన్‌లాంటి రాక్షసుడిని ముఖ్యమంత్రిని చేసినందుకు రాష్ట్ర ప్రజలు సిగ్గుపడుతున్నారు. సభలుపెట్టి నెత్తుటి రాజకీయాలు చేసే వ్యక్తికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. పార్టీ సభ పెట్టుకుంటే తప్పులేదు. సభను అడ్డం పెట్టుకుని రక్తం పారిస్తానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు' అని మంత్రి కొల్లు హెచ్చరించారు.

### ఐదేళ్ల రక్తదాహం ఇంకా తీరలేదా?

ప్రజలు కనికరించి అధికారం ఇచ్చినందుకు ఐదేళ్ల పాలనాకాలంలో సాగించిన రక్తదాహం ఇంకా తీరలేదా? అని మంత్రి కొల్లు సూటిగా ప్రశ్నించారు. 'మాస్కు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్‌ను చంపేశారు. మద్యంలో కల్తీని నిలదీసినందుకు మాచర్లలో కిరణ్‌ని రాత్రికి రాత్రే హత్య చేశారు. ఇసుక దందాను ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్‌ను పోలీస్ స్టేషన్లో గుండు కొట్టించారు. జగన్‌కు జై కొట్టలేదని బీసీ బిడ్డ తోట చంద్రయ్యను నడిరోడ్డుపై పీక తెంపారు. అమరావతికి భూములిచ్చిన మహిళలను బూటు కాళ్లతో తన్నించారు. మహిళలని కూడా చూడకుండా వ్యక్తిత్వ హననంతో మానసిక క్షోభకు గురి చేశావు. మీలాంటి రాక్షసత్వం కలిగిన వారిని సభ్యసమాజం ఎప్పటికీ క్షమించదు. మీ దుర్మార్గాలన్నీ బయటికొస్తున్నాయి' అని కొల్లు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### చేసింది చూసే వాళ్ల ఏడుపు

"వృద్ధులు, వితంతు, వికలాంగులకు పింఛన్లు ఇస్తున్నాం. ఆడబిడ్డలకు 2 కోట్ల గ్యాస్ కనెక్షన్లు, ఏటా 3 సిలెండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం. రైతులకు మూడు విడతల్లో 27 వేలు ఇవ్వబోతున్నాం. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఆటోలకు 10 వేలిచ్చే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం నుండి డబ్బులు వచ్చేలా చేశాం. రాష్ట్రం నుండి తరలిపోతున్న స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టించాం. 'సుపరిపాలనలో తొలి అడుగు'కు వస్తున్న స్పందనను వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కుట్రలు చేస్తూ.. కులాలు, మతాలు, ప్రాంతాలను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూస్తున్నారు. అరాచకాలు, కుట్రలు చేసే వైసీపీ విధానాలను సాగనివ్వం. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం శిక్షించడానికి సిద్ధంగా ఉంది" అని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్వరంతో హెచ్చరించారు. వైసీపీలు ఎన్ని డ్రామాలాడినా.. జగన్‌ను ప్రజలు కనికరిస్తారనుకోవడం కల్ల అని మంతి కొల్లు జోస్యం చెప్పారు.

# ఏపీకి ఓడీఓపీ అవార్డుల పంట

- రాష్ట్రానికి 10 ఓడీ-ఓపీ అవార్డులు
- 7 చేనేత, హస్తకళల్లో.. రెండు సేద్యం రంగంలో
- రాష్ట్రాల విభాగంగా మరో అవార్డుకు ఎంపిక
- నేడు న్యూఢిల్లీలో అవార్డుల ప్రదానం
- మరిన్ని ఉత్పత్తులకు ఓడీఓపీ గుర్తింపునకు కృషి
- ఆగస్టునుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం
- అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులూ విడుదల
- రాష్ట్రంలో మరిన్ని ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటుకు కృషి
- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత వెల్లడి



పెనుకొండ/ సత్యసాయి (చైతన్య రథం): వన్ డిస్ట్రిక్ట్ –వన్ ప్రొడక్ట్ (ఓడీ –ఓపీ) కింద ఆంధ్రప్రదేశ్‌నుంచి తొమ్మిది ఉత్పత్తులకు అవార్డులు వచ్చినట్లు రాష్ట్ర చేనేత జౌళి మంత్రి ఎస్ సవిత తెలిపారు. తొమ్మిది ఉత్పత్తుల్లో ఏడు ఉత్పత్తులు చేనేత, హస్తకళలకు చెందినవి కాగా, రెండు వ్యవసాయ రంగానికి సంబంధించినవని వెల్లడించారు. వన్ డిస్ట్రిక్ట్ –వన్ ప్రొడక్ట్ విభాగంలో జాతీయస్థాయిలో మూడు రాష్ట్రాలు ఎంపికకాగా, అందులో ఏపీకి మరో అవార్డు వచ్చిందని ఆమె ఆనందం వ్యక్తంచేశారు. పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమ, హస్త కళలు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నాయన్నారు. అవార్డులు దక్కించుకున్న చేనేత, హస్త కళల ఉత్పత్తుల్లో విజయనగరం జిల్లా నుంచి బొబ్బిలి వీణ, అనకాపల్లి జిల్లా నుంచి ఏటికొప్పాక బొమ్మలు, కాకినాడ నుంచి పెద్దాపురం సిల్క్ శారీ, బాపట్ల నుంచి చీరాల సిల్క్ శారీ, తిరుపతి నుంచి వెంకటగిరి శారీ, నర్సాపూర్ అల్లికల కుట్టు, సత్యసాయి జిల్లా నుంచి ధర్మవరం పట్టు చీరలు ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగం నుంచి గుంటూరు మిర్చి, శ్రీకాకుళం నుంచి జీడిపప్పు ఎంపికయ్యాయన్నారు. ఓడీ ఓపీ విభాగంలో జాతీయస్థాయిలో ఏపీకి మరో అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఏ విభాగంగా అవార్డు వచ్చిందో సోమవారం అవార్డుల ప్రదానోత్సవంలో ప్రకటిస్తారని మంత్రి వెల్లడించారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో నిర్వహించే కార్యక్రమంలో ఓడీ–ఓపీ అవార్డులను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అందజేయనున్నారన్నారు. ఈ అవార్డుల స్వీకరణకు తనతోపాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, కళాకారులు ఆదివారం బయలుదేరి వెళుతున్నట్టు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రానికి పది అవార్డులు రావడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు.

**మరిన్ని ఉత్పత్తలకు ఓడీ ఓపీ...**

రాష్ట్రంలో మరిన్ని ఉత్పత్తులకు వన్ డిస్ట్రిక్ట్ –వన్ ప్రొడక్ట్ గుర్తింపు తీసుకురాడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారన్నారు. కడపలో అరటి, చిత్తూరు టమోటా, అనంతపురం వేరుశనగ ఉత్పత్తులను వన్ డిస్ట్రిక్ –వన్ ప్రొడెక్టు కింద ఎంపిక చేసేలా కృషి చేస్తున్నామన్నారు.

**అవార్డులతో అమ్మకాలకు ఊతం**

రాష్ట్రంలో ప్రతి జిల్లానుంచి ఓడీ –ఓపీ ఉత్పత్తుల ఉండేలా ప్రణాళికలు రచించినట్టు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం చేనేత, హస్త కళాకారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓడీ ఓపీ అవార్డులతో రాష్ట్రంలో చేనేత, హస్త కళలకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు. ఈ అవార్డులు కళాకారుల్లో నూతన ఉత్సాహం తీసుకురావడంతో పాటు ఉత్పత్తుల అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఓడీఓపీ అవార్డుల సాధన వెనుక సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు.

**ఆగస్టునుంచి చేనేతలకు ఉచిత విద్యుత్**

ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలున్న వారికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభించనున్నట్టు మంత్రి సవిత వెల్లడించారు. అదే రోజు త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా విడుదల చేయనున్నామన్నారు. గడిచిన ఎన్నికల ముందు చేనేతలకు ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ మాటిచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయబోతున్నామన్నారు.

**మరిన్ని ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటు**

చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల అమ్మకాలు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 97 ఆప్కో షోరూమ్ లున్నాయని, మరిన్ని షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆప్కో షోరూమ్‌ల ఏర్పాటుతో చేనేత ఉత్పత్తులు మరింత పెరిగే అవకాశముందని, దీనివల్ల నేతన్నలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సవిత తెలిపారు.

# పేర్ని వాగుడు సిగ్గుచేటు!

**బీసీ మహిళని అడ్డంపెట్టుకుని రాజకీయాలా?**

**ఏపీ మహిళా సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ సుజాత**



మంగళగిరి (చైతన్య రథం): బీసీ మహిళను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలనుకోవడం వైసీపీ నేత పేర్ని నాని దిగజారుడుతనానికి నిదర్శనమని ఏపీ మహిళా సహకార ఆర్థికసంస్థ ఛైర్మన్ పీతల సుజాత దుయ్యబట్టారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్‌రెడ్డి డైరెక్షన్‌లో సాగుతోన్న వైసీపీ నేతల నీచ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. లోకేష్‌ను టార్గెట్ చేయమని, ఎమ్మెల్యేని టార్గెట్ చేయమని పేర్ని నాని ఫోన్‌లో డైరెక్షన్లు ఇవ్వడం.. వైసీపీ నీచ రాజకీయలకు నిలువెత్తు నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రజలు హర్షిస్తున్న కూటమి పాలనపై అక్కసుతో విధ్వంస రాజకీయాలకు తెగబడుతున్న వైసీపీ.. తప్పులమీద తప్పులు చేస్తూ తన ఉనికిని తానే చెరిపేసుకుంటుందని సుజాత వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైసీపీ విధ్వంసపాలనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసినా.. నిస్సిగ్గుగా ప్రవర్తించడం వైసీపీ భ్రష్ట రాజకీయానికి పరాకాష్టగా సుజాత అభివర్ణించారు. "అధికారం కోల్పోయేసరికి వైసీపీలకు మతి భ్రమించింది. రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. ఏపీ అభివృద్ధి వైసీపీకి ఇష్టంలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం జగన్‌కు, వైసీపీ నేతలకు నచ్చటం లేదు. రాష్ట్రాభివృద్ధిని ఓర్వలేకపోతున్నారు. కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా హామీలు అమలు చేస్తుంటే.. సంక్షేమ పాలనకు ప్రజల సంతోషాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది. అందుకే –రాష్ట్రంలో విద్వేషాలు, విధ్వంసాలకు పురిగొల్పి.. ప్రశాంత వాతావరణాన్ని పాడుచేయాలని చూస్తున్నారు' అని పీతల సుజాత దుయ్యబట్టారు. ఒకపక్క వైసీపీ అధినేత జగన్ రప్పా రప్పా ఆడించాలంటాడు. మరోపక్క పేర్ని నాని 'కన్ను గీటితే రాత్రుళ్లే వేసేసి.. తర్వాత ఏమీ తెలియనట్టు అందరిలాగా వెళ్లి పరామర్శించాలి' అనటం.. వైసీపీ రాజకీయాలు ప్రజలు హర్షించేవేనా? అని ప్రశ్నించారు. వైసీపీ హయంలో ఆగస్టు 15న పట్టపగలే రమ్య అనే యువతని నరికేసిన ఘటనను గుర్తు చేస్తూ.. కూటమి ప్రభుత్వంలోనూ అలాంటి రక్తదాహాలు సాగుతాయనుకోవడం పొరబాటని హెచ్చరించారు. 'తప్పు చేసినవాళ్ల తాట తీస్తుంది కూటమి ప్రభుత్వం. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని పేర్ని నాని గ్రహించాలని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని చట్టం చూస్తూ ఊరుకోదు. ఖచ్చితంగా మీ మాటలు, చేష్టలు, పార్టీ అనుసరిస్తోన్న విధ్వంస విధానాలకు తగిన రీతిలో గుణపాఠం చెబుతుంది. చట్టం తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది' అని పీతల సుజాత హెచ్చరించారు.

# రామయ్యపట్నంలో హోం మంత్రి అనిత పర్యటన

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన!**




అనకాపల్లి జిల్లా రాయవరం మండలంలోని రామయ్యపట్నంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ దర్శన అనంతరం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి జెండా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. ఇప్పుడు ఎన్నికలు లేవు, తాను ప్రజల యోగక్షేమాల కోసం వచ్చాను అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సేవలు, నిరుద్యోగులకు భృతి వంటి పథకాలు ప్రారంభమవుతాయని తెలిపారు. రామయ్యపట్నం అభివృద్ధికి తాను సిద్ధంగా ఉన్నానని, అన్ని పార్టీలను అధిగమించి కలిసికట్టుగా పనిచేయాలన్నారు. త్వరలో టాయ్ పరిశ్రమ, స్టీల్ ప్లాంట్, డ్రగ్ పార్క్‌లతో వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. మీ పిల్లలను చదివించండి. తల్లిదండ్రులు పిల్లలను మంచిగా చదివించంచాలని అది వారి భవిష్యత్తుకు బలమైన ఆయుధం అవుతుందని తెలిపారు.

# 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

**రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

**రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు**



తిరుమల, (చైతన్యరథం): ఈ నెల 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం ఘనంగా జరగనుంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల15వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ కారణంగా ఈ రెండు రోజుల పాటు ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా ఇత రులకు వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. సోమవారం, మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలు స్వీకరించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించవలసినదిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు.

# అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం

**- 8 మంది కూలీల మృతి**

రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లాలోని పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్టపై ఆదివారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది కూలీలు దుర్మరణం చెందారు. రాజంపేట నుంచి మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడటంతో ఈ ఘటన చోటుచేసుకుంది. లారీలో మొత్తం 18 మంది కూలీలు ఉండగా, 9 మందిని పోలీసులు రక్షించి ఆసుపత్రికి తరలించారు.

మృతులు రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. ఈ ప్రమాదంపై మంత్రి జనార్దన రెడ్డి స్పందిస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# సాలూరులో సుపరిపాలనలో తొలిఅడుగు

సాలూరు, (చైతన్యరథం): మున్సిపాలిటీలోని 2, 5వ వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశం, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంకార్యకర్తలు, నాయకులు పండగలా నిర్వహించారు. మంత్రి సంధ్యారాణికి పసుపు కుంకుమలతో, పూలదండలు వేసి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. చంద్రన్న పాలనలో సామాన్యులకు మేలు జరుగుతుంది.. సంక్షేమంతో అభివృద్ధి పథంలో మంత్రి సంధ్య నడుస్తున్నారని నమ్మకంతో ఉన్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయని ప్రజలు చెప్పారు. వారి మాటలకు మంత్రి సంతోషించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రజల ఇళ్లకు



ప్రత్యక్షంగా వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వైసీపీ నేతల అడ్డంకుల వల్ల మున్సిపాలిటీ పరిధిలో ఎంతో అవసరమైన అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. రేపటి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిని విజయం చేయాలని ప్రజలు నిశ్చయించుకున్నారు. టీడీపీ అభ్యర్థి గెలిస్తే వెంటనే మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పునఃప్రారంభిస్తామన్నారు. సాలూరు పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తాం" అని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుస్థిరమైన సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. చంద్రన్న పాలనలో సామాన్యులు గౌరవంగా బతుకుతున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అభిప్రాయాలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం ఆనందంగా ఉంది అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారి సమస్యలు, అభిప్రాయాలను నేరుగా మంత్రివర్యులు స్వయంగా వినడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగింది. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో తిరిగి విశ్వాసం పెరిగినట్లు ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించింది.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**పేదలను ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రూ.26,19,617 లక్షల చెక్కుల పంపిణీ**

నిమ్మాడ, (చైతన్యరథం): రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద వర్గాలను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు రూ. 26,19,617 లక్షల చెక్కులను 13 మంది లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో ఏ ఒక్కరు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదన్న ఆశయంతో తనవంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రికి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

వి.రాజారావు, సాలిపేట, కోటబొమ్మాళి, రూ. 98,916, ఎస్.ధర్మారావు, పెంటూరు నందిగాం రూ.12,8027,

పి.చిన్నోడు, గోవిందపురం సంతబొమ్మాళి మండలం, సవరపేట, రూ.5,42,716, బి.హరిణి కోటబొమ్మాళి రూ, 69,200, కె. లక్ష్మీనారాయణ, ,సంతబోమ్మాళి రూ.68,500, టి. వెంకటకల్కి , రామేశ్వరం టెక్కలి, రూ. 40,000, టి,లక్ష్మణరావు, తిలారు,రూ 48,734, బి.హాసిని, కోటబొమ్మాళి, రూ.6,17,173,కె,అర్జున రావు కోటమ్మాళి మండలం చీపుర్లపాడు,

బి.రామారావు, నందిగాం మండలం నౌగాం, రూ. 25, 000, ఎం.ఢిల్లమ్మ లక్కీవలస, రూ. 47,388, ఎస్.బాలరాజు, నందిగాం మండలం జల్లపల్లి, రూ.6,09,301,రోహిణి, మరువాద సంతబొమ్మిళి మండలం, 2,0000, చెక్కులు అందుకున్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**

శృంగవరపుకోట, (చైతన్యరథం) రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. ఎల్.కోట మండలంలోని కిత్తన్నపేట గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని ఆదివారం ఉదయం ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే లలిత కుమారికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే లలిత కుమారి ప్రజలను ఆత్మీయంగా



పలకరిస్తూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు కరపత్రాలు అందచేశారు. కులమత వర్గాలకతీతంగా పేద ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలిత కుమారి పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే పేద కుటుంబాలకు అధిక సంక్షేమం అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో ప్రజలకు సమస్యలు తెరెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే లలిత కుమారి వెల్లడించారు. ఇరు గ్రామాల్లో ఎమ్మెల్యే లలిత కుమారి పర్యటిస్తున్నంత సేపు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఆమె వెంట నడుస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ కరెడ్ల ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు, సర్పంచ్ దుక్క వెంకటరావు, పెద్ద సంఖ్యలో గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ సంకల్పం

**మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ ప్రచారం**

రామచంద్రపురం, జూలై 13 :కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,అమలాపురం ఎంపీ హరీష్ మధుర్ పేర్కొన్నారు. ఆదివారం రామచంద్రాపురం ఎండగంటి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ పాలనలో పూర్తిగా గాడితప్పిన రాష్ట్రాభివృద్ధిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరిగి పట్టాలెక్కిస్తున్నారని ఆయన నాయకత్వంలో రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీనీ తూచా తప్పకుండా నిలబెట్టుకుంటున్నామని గత ఐదేళ్లలో ఆర్థికంగా విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని సరిదిద్దుతూ, ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పింఛన్ల పెంపు, మహిళలకు ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే వెళ్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా త్వరలో 20 వేలు చొప్పున త్వరలోనే వారి ఖాతాల్లో జమ చేస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**

పార్వతీపురం, (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలో చెముడుగూడ, అడ్డంగూడ, తాటిశీల, గ్రామాల్లో ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కూడా అందజేస్తాం అని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్పర్సన్ కద్రక కళావతి, మాజీ సర్పంచ్ రామారావు, కొండలరావు, భాస్కర్ రావు, సదానంద్, రవి, శ్రీను, ఈశ్వర్, మంగయ్య, ప్రకాష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మెగా వైద్యశిబిరానికి భారీ స్పందన

**పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

నర్సీపట్నం, (చైతన్యరథం): నర్సీపట్నంలో గో హాస్పిటల్స్, అమెరికా నుండి డాక్టర్ ఆశ్రిత కంచర్లపల్లి బృందం సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి ప్రజలు విశేషంగా స్పందించారు. ఉచిత మెడికల్ క్యాంపును స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. సతీమణి కౌన్సిలర్ చింతకర పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం విజయవంతంగా నిర్వహించారు.



# రంపచోడవరంలో ఇంటింటికీ టీడీపీ

## ఎమ్మెల్యే శిరీషతోపాటు పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రంపచోడవరం, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్‌రావు రంపచోడవరం నియోజకవర్గం తొలిసారి వచ్చిన సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ దంపతులు, కూటమి పార్టీల శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శిరీష అధ్యక్షతన జరిగిన సుపరిపాలనలో కూటమి పార్టీల శ్రేణులతో ఎమ్మెల్యే, మంత్రివర్యులు కార్యక్రమ ప్రారంభం నుంచి చివరి వరకు ప్రజలతో మమేకమవుతూ ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు వెలిబుచ్చిన సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి, మఠం విజయభాస్కర్, గంగవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాము అర్జున్, కార్యదర్శి డి భాను ప్రకాష్, కనిగిరి రాంబాబు, కరకా వెంకటరమణ, గొల్లపూడి పెద్దిరాజు, లోత లక్ష్మణరావు, అప్పన్న రమేష్, తాతారావు, ముచ్చకర్ల శివ ప్రసాద్, ఎమ్ బుజ్జి, వై నిరంజనీదేవి, బాలయోగి, తీగల ప్రభ, డి రాంబాబు, పి వీరబాబు, బిజెపి, జనసేన పార్టీల మండల అధ్యక్షులు నీలాలమ్మ, ఆదిలక్ష్మి, బుల్లియమ్మ అక్కమ్మ సత్య వేణి, ఆదినారాయణ, వెంకటరెడ్డి, అనంత మోహన్, ఎస్ వెంకన్న, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# రాయచోటిలో ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న మంత్రి మండిపల్లి

రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం,చిట్లూరు గ్రామంనందలి చెరువు ముందర పల్లెలో నిర్వహించిన"సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థులు, ప్రజలు, అభిమానుల ఘన స్వాగతాల మధ్య గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కరపత్రాల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు,ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు తమకు ఎదురవుతున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏడాది పాలనలో ఎన్నో విజయాలు

## ఉయ్యూరివారి మెరకలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

సఖినేటిపల్లి (చైతన్యరథం): కూటమి ఏడాది పాలనలోనే ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి అనే రెండు అంశాల్లో ఎన్నో విజయాలు సాధించామని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, మీడియా కోఆర్డినేటర్ బోళ్ల సతీష్ బాబు అన్నారు. సఖినేటిపల్లి మండలం ఉయ్యూరివారిమెరక మధ్య గ్రూపులో ఆదివారం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీనివాస్, సతీష్‌బాబు ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి పాలైందని, కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది ఏడాదిలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీవంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందన్నారు. 'అన్నదాత సుఖీభవ' అమలుకు కసరత్తు పూర్తయిందని, పీఎం కిసాన్ పథకంతోపాటు నగదు జమవుతుందన్నార. ఆగస్టు 15నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందన్నారు. 'సూపర్ సిక్స్' హామీల్లో ప్రతి హామీని నెరవేర్చందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని సైతం కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుందన్నారు. అందుకే –సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాడి సత్యనారాయణ, చెల్లుబోయిన జయబాబు, నాగబాబు, సుంకర అమర జ్యోతికుమార్, సూర్యనారాయణ, హరరాజు, సుధాకర్, సలాది దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

చీరాల, (చైతన్యరథం): చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన 40,05,874 రూపాయల చెక్కులను చీరాల శాసనసభ్యుడు మద్దులూరి మాలకొండయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే మాలకొండయ్యకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.



# అధిష్టానం మాటే శిరోధార్యం

## నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్

వింజమూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధిష్టానం మాటే శిరోధార్యంగా ప్రతి ఒక్కరం పని చేయాలని, ప్రజలకు సేవ చేసేందుకు పదవులు ముఖ్యం కాదని, పార్టీలో కష్టపడితే పదవులు వాటి అంతట అవే వస్తాయని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం, జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ, మండల పార్టీ కమిటీ ఎన్నిక నియోజకవర్గ పరిశీలికులు వల్లభనేని సుబ్బారావు, నియోజకవర్గ పార్టీ పరిశీలికులు వికాస్ హరికృష్ణ, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి, పూల మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో 175 నియోజకవర్గాలలో 12వ స్థానంలో ఉన్నామని, దీనిని పది రోజుల లోపల 70,శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎనిమిది మండలాల మండల నాయకత్వం పనిచేయాలని తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా, పార్టీలో కష్టపడిన వారికి పదవులు దక్కాలన్న ఉద్దేశంతో నియోజకవర్గంలో సుమారు 90 పంచాయతీలలో తిరిగి గ్రామ కమిటీలను ఎన్నిక చేయడం జరిగిందన్నారు. పదవులు లేవని అధైర్య పడవద్దని, తెలుగుదేశం కార్యకర్త గొప్ప పదవి అని తెలిపారు. పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, మహానాడులో ఏమి చెప్పారో ఒకసారి గుర్తు చేసుకోవాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్త పట్టుకొమ్మలాంటి వారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని ఆదేశాలు ఉన్నట్లు తెలిపారు. వైసీపీ వికృత చేష్టలు, బూతు పురాణాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులపై మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, అనుచిత వ్యాఖ్యలు చేశారని, వీటిని గతంలోనే ఖండించామని, మరోసారి సభ వేదిక సాక్షిగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు, మన్నేటి వెంకట రెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, మండలాల పరిశీలికులు, వి కేశవ చౌదరి, కాకి ప్రసాదరావు, బాణా శ్రీనివాసులు రెడ్డి, ఆర్ వీరేంద్ర చౌదరి, రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, మండల కన్వీనర్లు సిహెచ్ బయన్న, మధు మోహన్ రెడ్డి, గొంగటి రఘునాథరెడ్డి,గూడా నరసారెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, గణపం సుదర్శన్ రెడ్డి, గంజాం రాఘవేంద్ర ఉన్నారు.



# తాడిపర్రులో ఇంటింటికీ టీడీపీ

నిడదవోలు, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు సారధ్యంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాల గురించి తెలియచేసే కార్యక్రమంలో భాగంగా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో బూరుగుపల్లి శేషారావుప్రజలకు కరపత్రాలను ఇచ్చి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, క్లస్టర్, కో కన్వీనర్ యూనిటీ ఇంచార్జ్, బూత్ ఇంఛార్జ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకునే ఏకైక పాలకుడు చంద్రబాబు

**- మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట, (చైతన్యరథం): ఇంటింటికీ తెలుగుదేశం పార్టీలో భాగంగా పట్టణంలోని 22, 08, 20,18 వార్డుల్లో పర్యటించిన మాజీమంత్రి ప్రత్తిపాటి రూ.55లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తాననుకున్న విధంగా పనిచేయకపోతే చంద్రబాబు ఊరుకోరన్నారు. ప్రభుత్వ పథకాల అమలు అధికారులు, ఎమ్మెల్యేలమైన తమ పనితీరుపై నేరుగా ముఖ్యమంత్రి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారన్నారు. అలా గతంలో జగన్ చేశాడా అని ప్రత్తిపాటి ప్రజలను ప్రశ్నించారు. జగన్ ఏమీ చేయలేదు కాబట్టే అడగలేదన్నారు. అలా అడిగే ధైర్యం ఒక్క చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. ఎవరూ పనిచేయకపోయినా, ఆయన అనుకున్న విధంగా ప్రజల్ని సంతృప్తి పరచకపోయినా ముఖ్యమంత్రి ఊరుకోరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ ఇంట్లో కూర్చొని దొంగబటన్లు నొక్కి ప్రజల్ని మోసగించాడన్నారు. చంద్రబాబు నేరుగా ప్రజలవద్దకు వెళ్లి ఏంకావాలో చెప్పండని అడుగుతున్నారని, పనిచేసే నాయకుడికి చేయని నాయకుడికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వం కట్టించిన ఇళ్లలో నివాసముండకుండా.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మంచిదికాదన్న ప్రత్తిపాటి, ఇళ్లు పొందిన వారు వీలైనంత త్వరగా గృహప్రవేశాలు చేయాలన్నారు. అర్హులైన వారికి పథకాలు అందించడంతో పాటు, ఆ పథకాల్ని వారు సద్వినియోగం చేసుకునేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది అధికారులేదనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. తాగునీటి సమస్య పరిష్కరించామని, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలుంటే త్వరగా పరిష్కరించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. ఐటీ రిటర్న్స్ వల్ల తన మనవరాలికి తల్లికి వందనం సాయం అందలేదన్న మహిళ విజ్ఞప్తిపై స్పందించిన ప్రత్తిపాటి, సమస్య పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రజలు కోరిన విధంగా వార్డుల్లోని రోడ్లు డ్రైనేజ్ లనిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో 9800 పేద కుటుంబాల్ని పీ-4కింద ఎంపిక చేశారని, ఆ కుటుంబాలను అన్నివిధాల పైకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, బీజేపీ నాయకులు జయ రామిరెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, అరెకట్ల కోటేశ్వరరావు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, షేక్ జమాల్ భాష, గట్టినేని రమేష్, ముల్లా కరిముల్లా, కౌన్సిలర్లు కూనల ప్రమీల, కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తాతకుంట్లలో....

విస్సన్నపేట మండలం తాతకుంట్ల పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు టిడిపి మండల అధ్యక్షుడు రాయల సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఇంటింటి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గొట్టేటి సుబ్రమణ్యేశ్వరరావు టబుద్దయ్య ఊ%చీ% వెంకటేశ్వరరావు వీరమాచినేని



కృష్ణ ప్రసాద్ కోలేటి రంగారావు దమ్మలపాటి మురళి టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కొవ్వూరులో ఇంటింటికీ టీడీపీ



కొవ్వూరు, (చైతన్యరథం): 23వ వార్డ్‌లో జరిగిన సుపరి పాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, టుమెన్ కమిటీ మెంబెర్స్, కూటమి నాయకులు, స్టేట్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ లు, మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రావిచెట్టు వీధిలో ఇంటింటికీ టీడీపీ

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**



విజయవాడ, (చైతన్యరథం): స్థానిక బ్రాహ్మణ వీధి రావి చెట్టు సెంటర్‌లో డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈగల సాంబ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొని చంద్రబాబు నాయుడు చేపట్టిన తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ, సంవత్సర పాలనలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు, పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు, ఏడుకొండలు, సీనియర్ నాయకులు గణప రామ, క్లస్టర్ ఇంచార్జ్ నందన్ భవాని ప్రసాద్, సెక్రటరీ గోలి శ్రీనివాసరావు, చీపుళ్ళ వెంకటేశ్వరరావు , గంట రాజు, దుదే అప్పారావు, తాడిశెట్టి అశోక్, కోసూరు నూకరాజు,నాగోతి వెంకటేష్, రమేష్, రాఘవ, పల్లంటి శీను, దాసరి రమణ, కుంది రాము, బాల సాయి, బోను నరేంద్ర, బాబురావు, గుర్రం వెంకటేశ్వరరావు, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు



# గుంటూరులో ఇంటింటికీ టీడీపీ

**పాల్గొన్న ఎమ్మెల్యే గల్లా మాధవి**

గుంటూరు, (చైతన్యరథం): నగరంలోని 42వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, స్థానిక కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాం ప్రసాద్ (బుజ్జి) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు, నగర కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం సాధించిన విజయాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజల నుంచి ప్రభుత్వ పనితీరు గురించి వివరాలు తెలుసుకున్నారు.





### విస్సన్నపేటలో,,

విస్సన్నపేట, (చైతన్యరథం): మండలం, కలగర గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు, కూటమి ప్రభుత్వం చేసే పథకాలు గురుంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ బుక్ కీపర్లతో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.



### గుడిమెట్లలో...

నందిగామ, (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామములో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల సుధాకర్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొందల రామకృష్ణ, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యాక్షులు, సైదా, గుడిమెట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతకాయల నరసింహారావు,యూనిట్ ఇన్చార్జ్ మందడపు అప్పారావు, ఆల రామారావు, మీసాల వెంకటేశ్వరరావు, మీసాల రామయ్య,పొల్లా వెంకయ్య,పటాపంచల రాంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### యండ్రాయిలో...

అమరావతి, (చైతన్యరథం): మండలం యండ్రాయిలో జరిగిన 'సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఏడాదిలో సాధించిన అభివృద్ధి విజయాలను వివరించడంతో పాటు, రానున్న నాలుగేళ్లలో అమలు చేయనున్న అభివృద్ధి ప్రణాళికలపై స్పష్టతనిచ్చారు. త్వరలోనే మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు.



# నెల్లూరు చిల్డ్రన్స్ పార్కు సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ**

నెల్లూరు, (చైతన్యరథం): చిల్డ్రన్ పార్క్ నిర్మించి 25 సం పూర్తి చేసుకున్న సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. మంత్రికి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా 25 మొక్కలను మంత్రి నారాయణ నాటారు.. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జేవస్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు.. చిల్డ్రన్స్ పార్క్‌కు రావడం చాలా సంతోషంగా ఉందని అప్పట్లో మొదటగా నెల్లూరులో గాంధీ పార్క్ ఒక్కటే ఉండేదని అన్నారు.. డంపింగ్ యార్డ్‌ను 2000 సంవత్సరంలో చిల్డ్రన్స్ పార్కుగా టీడీపీ ప్రభుత్వం మార్చిందన్నారు. జన్మభూమిలో 70 -30 కింద జేవస్ రెడ్డి పార్కును ఏర్పాటు చేసారన్నారు. ఇప్పుడు చిల్డ్రన్స్ పార్క్ ల్యాండ్ మార్కు స్థాయికి ఎదిగిందన్నారు. ఈ పార్కులో 70 మంది పిల్లలు ఒకేసారి ఆడుకొనేలా 28 లక్షలతో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. వర్చుసా డెవలపర్స్ యజమాని వాయుగుండం వెంకటేశ్వర్లు పార్కు అభివృద్ధికి



ముందుకొచ్చారన్నారు. ఆధునీకరణకు 40 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు.పార్కు రూపురేఖలు మార్చేందుకు లియో కన్సల్టెంట్‌ని పిలిపిస్తానని హామీ ఇచ్చారు. పార్కు కమిటీతో సమీక్షించి డిజైన్ రూపొందిస్తామన్నారు. నెల్లూరు సిటీలో 46 పార్కులు సిద్ధం చేశామని సంతోషం వ్యక్తం చేశారు.. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ అవార్డులను ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు..సూపర్ స్వచ్ లీగ్ అవార్డుల కేటగిరీ(జనాభా ప్రాతిపదికన) 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ వచ్చిందని ...3లక్షల నుంచి 10 లక్షల లోపు కేటగిరీలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఉందన్నారు..50 వేల నుంచి 3 లక్షల జనాభా కేటగిరీలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్‌కు అవార్డులు ప్రకటించారన్నారు. మినిస్టీరియల్ అవార్డ్(స్పెషల్ కేటగిరీ) - గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్...మినిస్టీరియల్ అవార్డ్(స్టేట్ లెవెల్) - రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చాయన్నారు. రాష్ట్రానికి ఐదు అవార్డులు రావటం సంతోషంగా ఉందన్నారు. వచ్చే ఏడాదికి మరిన్ని అవార్డులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. నెల్లూరు సిటీ లో స్వీపింగ్ మిషన్‌లతో రోడ్లు శుభ్రం చేస్తున్నామన్నారు. మరో..28 స్వీపింగ్ మిషన్స్ కూడా కార్పొరేషన్‌కి కేటాయించామని తెలిపారు. ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులు పూర్తి చేసి మిషన్‌లతో శుభ్రం చేసే కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ. నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు శ్రీకాంత్ రెడ్డి, కర్తం ప్రతాప్ రెడ్డి, పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి,పెద పెంచల ప్రసాద్, ట్రెజరర్ ప్రసాద్ కమిటీ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

# వ్యవస్థలను చక్కదిద్దుతున్న సీఎంచంద్రబాబు

**స్మార్ట్ సిటీ దిశగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో నెల్లూరు అభివృద్ధి. నుడా చైర్మన్ కోటంరెడ్డి**

నెల్లూరు, (చైతన్యరథం): అస్తవ్యస్తంగా ఉన్న వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు చక్కదిద్దుతున్నారని, ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా 48వ డివిజన్లోని కోటమిట్ట ప్రాంతంలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి కోటంరెడ్డికి ఆత్మీయ స్వాగతం లభించింది. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారని తెలిపారు.



అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, పింఛన్ల పెంపు ఉచిత ఇసుక విధానం ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేత తో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని కూడా అమలు చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. తల్లికి వందనం పడని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సచివాలయాల్లో నమోదు చేయించాలని అధికారులకు ఆయన సూచించారు. ఒక తరగతి గదికి ఒకే టీచర్ అన్న విధానం ఎడ్యుకేషన్ మరో స్థాయికి తీసుకెళ్తుందని కోటంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం సన్నబియ్యంతో పౌష్టికాహారం అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇల్లు లేని పేదవారికి ఇల్లు ఇచ్చే కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని కోటంరెడ్డి వివరించారు. నిరుద్యోగ యువతకి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పని చేస్తున్నట్లు తెలిపారు. మరో పక్క నెల్లూరును స్మార్ట్ సిటీగా తీర్చి దిద్దెందుకు మంత్రి పొంగూరు నారాయణ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో సిటీ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఆయన అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు వేలూరు పెంచలయ్య, ఇంతియాజ్, వేలూరు కీర్తి, నౌషాద్, వేలూరు రాజేష్,నవీన్,నూరా?న్ శ్యాం పాల్గొన్నారు

# ఆత్మకూరు యువతకు కూటమి ప్రభుత్వ వరం

**మంత్రి ఆనం కృషి ఫలితంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు**



ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరు నియోజకవర్గ యువతకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గొప్ప వరం అందించారు. ఆనం కృషి ఫలితంగా విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఈ 2025-26 విద్యా సంవత్సరం నుండే ప్రారంభమవుతోంది. ఈ కళాశాలలో మొదటిదశలో 300 మంది విద్యార్థులకు ఐదు బీటెక్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేష్ ఆమోదం లభించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీకి తొలి ఏడాదిలోనే నెరవేరింది. తాత్కాలికంగా నెల్లూరు వీఆర్ కళాశాల భవనాల్లో తరగతులు ప్రారంభించ నున్నారు. ఈ కళాశాలను రానున్న రెండు సంవత్సరాల్లో స్వంత భవనంతో ఆత్మకూరులోకి తరలించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మంత్రి ఆనం తీసుకున్న చొరవతో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఏర్పాట్లు చేస్తోంది. పేద, గ్రామీణ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో ఆనం రామనారాయణరెడ్డి చేసిన కృషి ఫలించింది.

# కుళ్ళు, కుతంత్రాలకు చిరునామా వైసీపీ

**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

మార్కాపురం, (చైతన్యరథం): పొదిలి మండలంలోని ఈగల పాడు, చిదంబరంపల్లి, గొల్లపల్లి, సుధనగుంట, రామాపురం, గురుగుపాడు, అక్కచెరువు గ్రామాలలో శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. చిదంబరంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యం పాలైన మాలపాటి నారాయణ రెడ్డిని పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోనినే తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు



చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.

# ధర్మవరం ఆధ్వర్యంలో హుషారుగా ఇంటింటికీ టీడీపీ

నెల్లూరు, (చైతన్యరథం): సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధర్మవరం సుబ్బారావు, డాక్టర్ గణేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్‌ల కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలతో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు అభిప్రాయాలు సమస్యలు తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. రాజకీయాల్లోకి క్రిమినల్స్ వస్తే, సీఎం చంద్రబాబు లాంటి విజనరీ లీడర్స్ కూడా, ప్రజల కోసం క్రిమినల్స్‌తో పోరాడాల్సిన దుస్థితి దాపురించిందని ధర్మవరం వాపోయారు.



# గురుకుల విద్యార్థులతో ఎమ్మెల్యే.. సరదాగా కాసేపు!

### హాస్టల్ వసతులపై విద్యార్థులను ఆరా తీసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలోని రోళ్ల మండలకేంద్రంలోని రోళ్ల అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులతో స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు కాసేపు సరదాగా గడిపారు. రోళ్ల మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే విద్యార్థుల వద్దకు వెళ్లి వారితో క్రికెట్ ఆడారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారిని ఉత్సాహపర్చారు. వారికి హాస్టల్‌లో అందుతున్న వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు ఇంకా ఏమైనా సదుపాయాలు, సహాయ సహకారాలు



అవసరమా? అని అడిగారు. విద్యార్థులకు తమకు అన్నీ అందుతున్నాయని, తాము ఆనందంగా ఉన్నామని ఎమ్మెల్యే బదులిచ్చారు. ఎమ్మెల్యేతో కరచాలనం చేసేందుకు విద్యార్థులు పోటీపడగా, ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారిని ఆప్యాయంగా ఎమ్మెల్యే దగ్గరకు తీసుకున్నారు. బాగా చదువుకోవాలని, ఉన్నతస్థానాలకు వెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. బాగా చదివితే పేదరికం నుండి బయటపడవచ్చని, తమ కుటుంబం కూడా సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడుతుందని ఎమ్మెల్యే సూచించారు. బాగా చదువుకుని, మంచి మార్కులు తెచ్చుకుని చదువు చెప్పిన గురువులకు, పాఠశాలకు, తద్వారా రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని కోరారు. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగాను, ఉపాధ్యాయులతో గౌరవంగా, మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, ఆహారం అందించే విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని హాస్టల్ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందికుంటలో ఉత్సాహంగా ఇంటింటికీ టీడీపీ

### పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు, (చైతన్యరథం): కొత్తపల్లి మండలం, నందికుంట గ్రామంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ నాయకులు జహరుల్లా ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. గడిచిన



ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15వేలు వేలు ఉన్న పింఛన్ 4 వేలకు పెంపు సంక్షేమ కార్యక్రమాలు అన్నీ అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. రానున్న కాలంలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకి అన్నదాత సుఖీభవ అమలు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నారపురెడ్డి, లింగస్వామి గౌడ్, మల్లారెడ్డి, మహేష్, పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శిశుపాలుడిలా జగన్ తప్పులు చేస్తున్నాడు.. చంద్రబాబు చూస్తున్నారు!

### అనంతపురంలో ఓ సామాన్య వృద్ధుడి ఆసక్తికర వ్యాఖ్యలు

అనంతపురం, (చైతన్యరథం): అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు



కార్యక్రమంలో నారాయణ అనే 68 సంవత్సరాలు గల వృద్ధుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఎన్నో కష్టాలు ఎదుర్కొని ప్రజలకు మంచి చేయాలన్న తపనతో ఉన్నారు. జగన్ వాటిని అడ్డుకుంటూ శిశుపాలుడిలా తప్పులు చేసుకుంటూ పోతున్నారు. చంద్రబాబు మౌనంగా వీటిని క్షమిస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుణ్యమా అని సామాన్య ప్రజలు హాయిగా జీవిస్తున్నారన్నారు. నాలుగు మెతుకులు తింటున్నామంటే వారి చలవే... వారికి అభివందనాలు తెలిపారు. అలాంటి వారి గురించి కుట్రలు కుతంత్రాలు తగవంటూ ఆ వృద్ధుడు చేసిన వ్యాఖ్యలు అందర్నీ ఆసక్తిని కలిగిస్తున్నాయి.

# ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా సేవా కార్యక్రమాలు

### ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెల్లడి

నకరికల్లు, (చైతన్యరథం): నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి



తారకరామారావు విగ్రహాన్ని సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆవిష్కరించారు. పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అని ఎన్టీఆర్ ఆ రోజుల్లోనే చెప్పారని ఎమ్మెల్యే కన్నా అన్నారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన ఆశయాలను ఆచరణలను మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. అటు సినీ రంగంలోనూ ఇటు రాజకీయంలోనూ ఎన్నో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయంగా మిగిలిపోయేలా సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పెనుకొండ మండల కేంద్రంలోని వజ్రాలపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవిత



## సాధకులకు సన్మానం మంత్రి సవిత సన్మానం

పెనుకొండ, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బూత్ లు వారిగా నేటికి 99.99% పూర్తి చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లకు సన్మానం జరిగింది. అమ్మవారుపల్లి 187 బూత్ కన్వీనర్ శంకర్ నారాయణ, కన్వీనర్ నరేష్‌ను మంత్రి సవిత, కన్వీనర్ ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వైసీపీ పేరు

### నిర్వాహకులను నిలదీసిన ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

శింగనమల, (చైతన్యరథం0: "సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా తక్కలపల్లి గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా అంగన్వాడీ కేంద్రం వద్ద ఇంకా గత ప్రభుత్వంలోని పేరు ఉండటాన్ని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గమనించారు. వెంటనే కూటమి ప్రభుత్వంలో,ప్రభుత్వం సూచించిన విధంగా ఉండాలని అక్కడే ఉన్న సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. పిల్లలకు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.



## పురోహితులకు కూటమి ప్రభుత్వం బాసట

### మంత్రి సుభాష్ వెల్లడి

రామచంద్రపురం, (చైతన్యరథం): ద్రాక్షారామం లో నిరుపేద పురోహితుడు కావుటూరి సీతారాం కిడ్నీ సమస్య తో బాధపడుతూ తను జీవనం సాగక కుమారుడిని కావుటూరి అఖిల్ వేదం మానిపించి ద్రాక్షారామ గుడిలో తన జీవనాన్ని సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రతినెల 10000 /-రూపాయలు ఇస్తాను అని మాట ఇచ్చారు. పేద బ్రాహ్మణులకు పురోహితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే పేద పురుహితులకు నెలకు గౌరవ వేతనం కింద 3000 రూపాయలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమీక్ష సమావేశంలో ఈ విషయానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాల సమగ్ర సవరణ?

## దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఎన్నికల సంఘం కసరత్తు




బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగానూ ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. బిహార్‌లో మాదిరే.. వచ్చే నెలలో దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియ నిర్వహించేందుకు స్థానిక ఎన్నికల యంత్రాంగాన్ని ఈసీ సమాయత్తం చేస్తున్నట్టు సమాచారం. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. ఈ క్రమంలోనే తాజాగా కొన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులు (సీఈవో) తమ రాష్ట్రాల్లో చివరిసారి సమగ్ర సవరణ చేపట్టిన అనంతరం ప్రచురించిన ఓటర్ల జాబితాను అందుబాటులోకి ఉంచుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో చివరిసారి 2008లో ఈ ప్రక్రియ నిర్వహించగా.. ఆ ఓటర్ల జాబితాను సీఈవో వెబ్‌సైట్‌లో ఉంచారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చేపట్టగా.. ఆ ఏడాది లిస్ట్ కూడా రాష్ట్ర సీఈవో వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. బిహార్ ఓటరు జాబితాల సవరణ వ్యవహారం ఈనెల 28న సుప్రీం కోర్టులో మరోసారి విచారణకు రానుంది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ఈ కసరత్తు నిర్వహణపై ఎన్నికల సంఘం తుది నిర్ణయం తీసుకుంటుందని ఓ అధికారి వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలను సమగ్రంగా సమీక్షించి.. విదేశీ అక్రమ వలసదారులను తొలగించనున్నట్టు ఈసీ గతంలోనే ప్రకటించింది. బంగ్లాదేశ్, మయన్మార్ సహా విదేశీ అక్రమ వలసదారులపై వివిధ రాష్ట్రాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ ప్రాధాన్యం సంతరించుకుంది.

బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కిపైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీం కోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టం చేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయంగా లేదని అభిప్రాయపడింది. అదే సమయంలో.. దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది.

# గోల్డెన్ చాసిస్‌తో డేటా డౌన్‌లోడ్

- అమెరికా నుంచి రప్పించిన ప్రత్యేక పరికరం
- విమాన ప్రమాద దర్యాప్తులో దీనిదే కీలక పాత్ర



అహ్మదాబాద్‌లో జూన్ 12న జరిగిన ఎయిర్ ఇండియా ఏఐ 171 విమాన ప్రమాద దర్యాప్తులో అమెరికానుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన గోల్డెన్ చాసిస్.. డేటా సేకరణలో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రమాదానికి గురైన బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్‌కు సంబంధించిన బ్లాక్‌బాక్స్‌ను అధికారులు వేగంగానే కనుగొన్నా.. దానినుంచి డేటాను డౌన్లోడ్ చేయడం కష్టమైంది. ప్రమాద సమయంలో వెలువడిన తీవ్రమైన వేడి కారణంగా అది దెబ్బతింది. ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోలోని సంప్రదాయ ల్యాబ్‌లో దీనినుంచి డేటా డౌన్లోడ్ సాధ్యం కాలేదు. దీంతో యునైటెడ్ స్టేట్స్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు వినియోగించే గోల్డెన్ చాసిస్ అనే ప్రత్యేక పరికరాన్ని రప్పించారు. ఇది దెబ్బతిన్న ఫ్లైట్ రికార్డర్స్ నుంచి కూడా డేటాను సేకరించగలదు. అవి తీవ్రంగా దెబ్బతిన్న సమయంలో వాటి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్‌ను తొలగించి.. గోల్డెన్ చాసిస్‌పై దానిని అమరుస్తారు. దీంతో ఫ్లైట్, కాక్‌పిట్ వాయిస్ డేటాను డౌన్లోడ్ చేసుకోవడం సాధ్యమవుతుంది. తాజాగా దర్యాప్తులో కూడా గోల్డెన్ చాసిస్, కేబుల్స్‌ను అమెరికాలోని ఎన్టీఎస్బీ నుంచి ప్రత్యేకంగా తెప్పించివాడారు. దీంతో ఏఐ 171కు సంబంధించి గత ఆరు ప్రయాణాల డేటా డౌన్లోడ్ అయింది. వీటిల్లో ప్రమాదం జరిగినప్పటిది కూడా ఉంది. ఇది మొత్తం 49 గంటల ఫ్లైట్ డేటాను డౌన్లోడ్ చేయడానికి సాయం చేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ జూన్ 12న టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయిన సంగతి తెలిసిందే. అందులోని ఒక్కరు మినహా ప్రయాణికులు, సిబ్బంది కలిపి 241మంది మరణించారు. వారితోపాటు విమానం ఆసుపత్రి హాస్టల్‌పై కూలిపోవడంతో 29మంది మృతి చెందారు. రెండు ఇంజిన్లకు రెప్పపాటు (సెకను) వ్యవధిలో ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే అహ్మదాబాద్‌లో ఎయిరిండియాకు చెందిన ఏఐ171 విమానం కూలిపోయిందని ప్రాథమిక దర్యాప్తు నివేదిక తేల్చింది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్లో నమోదైందని తెలిపింది.

# స్నైపర్ రైఫిళ్ల కలకలం!

- కొల్లగొట్టిన ఆయుధాలకు కొత్త రూపం
- మణిపూర్‌లో ఆందోళనకారుల వ్యవహారం

మణిపూర్‌లో జాతుల మధ్య ఘర్షణలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న సమయంలో పోలీసు ఆయుధాగారాల నుంచి వేలాది ఆయుధాలను ఆందోళనకారులు లూటీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఆయుధాల్లో మార్పులు, చేర్పులు చేపడుతూ.. వాటిని ప్రమాదకరంగా మార్పినట్టు అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. కాల్పుల తీవ్రతను, పరిధిని మరింత పెంచేలా ఆ ఆయుధాలను మలచినట్లు వెల్లడించారు. "పోలీసు ఆయుధాగారాల నుంచి దాదాపు ఆరు వేల ఆయుధాలు అపహరణకు గురయ్యాయి. వాటిలో ఏకే అసాల్ట్, పాయింట్ 303, ఇన్సాస్ రైఫిళ్లు, కార్బైన్ వంటివి ఉన్నాయి. ప్రత్యర్థులను సుదూరం నుంచే లక్ష్యంగా చేసుకునేందుకు వీలుగా వాటిని స్నైపర్ రైఫిళ్లుగా మార్చారు. సాధారణంగా పాయింట్ 303 రైఫిల్ పరిధి దాదాపు 500 మీటర్లు ఉంటుంది. కానీ, మార్పులు చేపట్టి, ప్రత్యేక టెలిస్కోప్‌ను అమర్చిన అనంతరం.. దాని పరిధి, కచ్చితత్వం, ప్రాణాంతక సామర్థ్యం మరింత పెరుగుతుంది" అని అధికారులు తెలిపారు. మణిపూర్‌లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చిన అనంతరం.. అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను అప్పగించాలంటూ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే భద్రతా బలగాలు ఇప్పటివరకు వేలాది అక్ర మ తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. గత నెలలో ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో 328, జులై మొదటి వారంలో కొండ ప్రాంతాల్లోని నాలుగు జిల్లాల్లో 203 ఆయుధాలను సీజ్ చేశాయి. రాష్ట్రపతి పాలన విధించినప్పటి నుంచి.. కొత్తగా ఆయుధాలను ఎత్తుకెళ్లిన ఘటనలేవీ నమోదు కాలేదని అధికారులు వెల్లడించారు.

# ఈసారి కోటి ఉద్యోగాలు!

- బిహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రామిస్
- 50లక్షల ఉద్యోగాల భర్తీ నెరవేర్చామని వెల్లడి



బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామికరంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు.

" ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షలమంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.




# 'ఉప్పు'తోనే పెద్ద ముప్పు!

***మోతాదు మించి వినియోగం ప్రమాదమంటున్న ఐసీఎంఆర్***

దేశంలో మోతాదుకు మించి ఉప్పు వినియోగం ఉంటోందని, దీని ప్రతికూల ఫలితాలు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. హైపర్‌టెన్షన్, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారిలో ముప్పు మరింత పెంచుతోందని ఐసీఎంఆర్‌కు చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడమాలజీ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఉప్పు వినియోగం తగ్గించే ప్రయత్నాల్లో భాగంగా అధ్యయనం చేయడంతోపాటు తక్కువ సోడియం ఉన్న ప్రత్యామ్నాయ ఉప్పుపై దృష్టి సారిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. ఓ వ్యక్తి రోజూలో 5 గ్రాములకంటే తక్కువ ఉప్పు తీసుకోవాలి. కానీ, భారత్‌లో పట్టణ ప్రాంతాల ప్రజలు రోజుకు 9.2 గ్రాములు తీసుకుంటుండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ వినియోగం 5.6గా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**సోడియానికి బదులు..**

ఉప్పులోని సోడియం క్లోరైడ్‌లో కొంతభాగాన్ని పొటాషియం లేదా మెగ్నీషియం లవణాలతో భర్తీ చేయడం ఆశాజనకంగా కనిపిస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన ఎన్ఐఈ సీనియర్ శాస్త్రవేత్త శరణ్ మురళి పేర్కొన్నారు. సోడియం తక్కువ తీసుకోవడం.. రక్తపోటును తగ్గించడంతోపాటు గుండె పనితీరును మెరుగుపరుస్తుందన్నారు. ముఖ్యంగా హైపర్ టెన్షన్‌తో బాధపడేవారికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. రక్తపోటు దాదాపు 7/4 ఎంఎంహెచ్ తగ్గుతుందని.. ఈ చిన్న మార్పు చాలా పెద్ద ప్రభావం చూపుతుందన్నారు. ఐసీఎంఆర్ సాయంతో తెలంగాణ, పంజాబ్‌లో మూడేళ్ల వ్యవధితో కూడిన అధ్యయనాన్ని ఎన్ఐఈ ప్రారంభించింది. రక్తపోటు ఉన్న వ్యక్తుల్లో ఉప్పు తగ్గింపు ప్రభావాన్ని అంచనా వేయడం, దీనిపై కౌన్సిలింగ్ ఇవ్వడంవంటి లక్ష్యాలతో దీన్ని చేపట్టినట్లు డా.గణేశ్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం అధ్యయనం తొలి ఏడాదిలో ఉందని, క్షేత్రస్థాయి సన్నద్ధత, అంచనాలపై పనిచేస్తున్నామని చెప్పారు. దీనిపై గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

**లభ్యత తక్కువే..**

మార్కెట్‌లో తక్కువ సోడియం ఉప్పు లభ్యత? ధర ఎలా ఉందనే దానిపై చెన్నైలో 300 రిటైల్ దుకాణాల్లో ఎన్ఐఈ సర్వే చేపట్టింది. 28శాతం రిటైల్ దుకాణాల్లో, 52 శాతం సూపర్ మార్కెట్లలో లభ్యమవుతుండగా.. కేవలం 4శాతం చిన్న కిరాణా దుకాణాల్లోనే ఇది అందుబాటులో ఉన్నట్టు తేలింది. అంతేకాదు, సాధారణ ఉప్పు ధర 100 గ్రాములకు రూ.2.7 ఉండగా.. ఎల్ఎస్ఎస్ ధర రూ.5.6గా ఉందని వెల్లడైంది. తక్కువ సోడియం కలిగిన ప్రత్యామ్నాయాలపై సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

# సీఎం విజయన్ నివాసానికి

## బాంబు బెదిరింపు



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారిక నివాసానికి బాంబు బెదిరింపు వచ్చింది. తంపనూరు పోలీస్ స్టేషన్‌కు గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ పంపారు. క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతు న్నాయంటూ ఇ-మెయిల్లో పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయన నివాసంలో విస్తృతంగా తనిఖీలు చేసి.. అది నకిలీ ఇ-మెయిల్‌గా తేల్చారు. "బాంబు బెదిరింపు తర్వాత ముఖ్యమంత్రి నివాసాన్ని డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాం. కానీ ఎక్కడా అనుమానాస్పదంగా కనబడలేదు" అని పోలీసులు వెల్లడించారు. తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బాంబు బెదిరింపుల వ్యవహారంతో తాజాగా వచ్చిన ఇ-మెయిల్‌కు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# కొత్తగా ఈ-వీసా!

### - జూలై 15నుంచి యూకేలో అమలు




యూకే కొత్తగా ఈ-వీసా అమల్లోకి తెస్తోంది. జులై 15నుంచి ఇమిగ్రేషన్ వ్యవస్థలో తీసుకొస్తున్న విస్తృత మార్పుల్లో భాగంగా ఈ-వీసాలను వాడుకలోకి తెస్తోంది. జులై 15నుంచి జారీ చేసే అన్ని వీసాలు వాటిని పొందేవారి పాస్‌పోర్టులతో లింకై.. డిజిటల్‌రూపంలోనే ఉంటాయి. ఇవి అన్నిరకాల వాటికీ వర్తిస్తాయట. యూకేలో విద్యాభ్యాసం చేసే వారిలో భారతీయుల సంఖ్యే ఎక్కువ. ఇమిగ్రేషన్ ప్రాసెస్‌ను గాడిన పెట్టేందుకు ఈ-వీసాను అమల్లోకి తెస్తోంది. విద్యార్థులు కచ్చితంగా తమ డిజిటల్ ప్రొసీజరల్ అంశాలను ప్రయాణానికి ముందే సరిచూసుకోవాల్సి ఉంటుంది. సరికొత్త విధానం ప్రకారం పాస్‌పోర్టుపై సంప్రదాయ వీసా విగ్నెట్‌ను జారీ చేయరు. దీనికి బదులు ఈ-వీసా జారీ చేస్తారు. ఇది డిజిటల్ ఇమిగ్రేషన్ హోదాను అందిస్తుంది. ఈ-వీసాల్లో కచ్చితంగా విద్యార్థులు అప్డేట్ చేసిన పర్సనల్ పాస్‌పోర్టు వివరాలు ఉండాల్సిందే. రెన్యూవల్ మార్పులను సైతం తెలియజేయాల్సి ఉంటుంది. విద్యార్థులు కచ్చితంగా యూకేవీఐ ఖాతాను క్రియేట్ చేసుకొని వారి ఈవీసాను మేనేజ్ చేసుకోవాలి. వీసా వివరాలు, అప్డేట్ ఇన్ఫర్మేషన్, ఇమిగ్రేషన్ స్టేటస్ సమాచారం ఆయా విద్యాసంస్థలకు, యజమానులకు, కంపెనీలకు తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. దీంతోపాటు విద్యార్థులు లాగిన్ క్రెడెన్షియల్స్, కాంటాక్ట్ డిటైల్స్‌ను సరిగ్గా గుర్తుంచుకోవాలి. విద్యార్థులు యూకేలో బస చేసేందుకు, కోర్సుల్లో రిజిస్టర్ చేసుకునే సమయాల్లో.. ఆయా కంపెనీలు, ల్యాండ్ లార్డ్స్, విశ్వవిద్యాలయాలు యూకేవీఐ ఖాతాను తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈవీసా జారీ అయినా.. విద్యార్థులు మాత్రం తమ పాస్‌పోర్టును ప్రింటెడ్ లేదా డిజిటల్ వీసా కాపీలను తమతో ఉంచుకోవాలి. బోర్డర్ ఆఫీసర్లు పాస్‌పోర్టును స్కాన్ చేసి ఈవీసాను తనిఖీ చేస్తారు. ఇక వీసా జారీ అయ్యాక.. పాస్‌పోర్టును రెన్యూవల్ చేస్తే.. ఆ వివరాలను విద్యార్థులు తమ ఇంగ్లాండ్ ప్రయాణానికి ముందే తమ యుకేవీఐ ఖాతాలో అప్డేట్ చేయాలి.

# దేశాధ్యక్షుడిని హతమార్చాలనే..


### ఇజ్రాయెల్ వైమానిక దాడులపై ఐఆర్జీసీ.. - నస్రల్లా తరహా ప్రయోగం విఫలమైందని వ్యాఖ్య

ఇటీవల ఇరాన్‌లోని అణ్వాయుధ స్థావరాలు, ముఖ్య నేతల నివాసాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే బీరుట్‌లో హిజ్బుల్లా నాయకుడు నస్రల్లాను హత్య చేసిన విధంగానే ఇరాన్‌పై దాడుల సమయంలో ఇజ్రాయెల్.. తమ దేశాధ్యక్షుడిని హతమార్చడానికి ప్రయత్నించిందని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్జీసీ)కు సంబంధించిన వార్తా సంస్థ పేర్కొంది. జూన్ 16న టెహ్రాన్‌లోని ఓ భవనంలో నిర్వహించిన ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశానికి ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగర్ గాలిబాఫ్, న్యాయవ్యవస్థ చీఫ్ మొహ్సేని ఏజీ, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారని వార్తాసంస్థ తెలిపింది. ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్న సమయంలో ఆ భవనంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిందని వార్తాసంస్థ వెల్లడించింది. అందులోని వారు తప్పించుకునే వీలు లేకుండా భవనానికి ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను లక్ష్యంగా చేసుకొని... ఆరు క్షిపణులను ప్రయోగించిందని ఆరోపించింది. దాడులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పటికీ అధికారులు ముందుగానే సిద్ధం చేసుకున్న అత్యవసర హాచ్ ద్వారా తప్పించుకోగలిగారని తెలిపింది. అక్కడి నుంచి తప్పించుకుంటున్న సమయంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ సహా పలువురు ఉన్నతాధికారులకు గాయాలు అయినట్లు తెలిపింది. హిజ్బుల్లా నాయకుడు నస్రల్లాను హత్య చేయడానికి ఇజ్రాయెల్ ఇదే తరహాలో దాడి చేసిందని.. ఇరాన్ అధ్యక్షుడి విషయంలో మాత్రం విఫలమైందని పేర్కొంది.



# శాంతి ప్రయోజనాలకే మా అణు కార్యక్రమం

### - పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్య



భారత్‌తో ఇటీవల నెలకొన్న ఉద్రిక్తతలు అణు ఘర్షణలకు దారితీయొచ్చనే ఆందోళనలను పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తోసిపుచ్చారు.. ఇస్లామాబాద్‌లోని విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని షరీఫ్ పేర్కొన్నారు. దేశ రక్షణ కోసమే వాటిని వినియోగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇటీవల భారత్‌- పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో 55మంది తమ దేశ పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ గురించి కూడా ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని బలవంతంగా దించేసి మునీర్ ఆ స్థానాన్ని ఆక్రమించనున్నారంటూ వస్తున్న వార్తలను షరీఫ్ తోసిపుచ్చారు. అవన్నీ వదంతులని.. దేశాధ్యక్షుడు కావాలనే ఆకాంక్షను మునీర్ ఏనాడూ వ్యక్తపరచలేదన్నారు. పహల్గాంలో పర్యాటకులపై పాశవిక ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌- పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. తర్వాత ఇస్లామాబాద్ ఎదురుదాడికి దిగగా.. భారత్ వాటిని సమర్థంగా అడ్డుకుంది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.


# దొరికిన పంజాబ్ గ్యాంగ్‌స్టర్

### - అమెరికాలో 8మంది భారత సంతతి వ్యక్తుల అరెస్ట్
### - ఉగ్ర సంస్థలతో సంబంధాలపై ఎన్‌ఐఏ అనుమానం



హింస, కిడ్నాప్ కేసుల్లో అమెరికాలో 8మంది భారత సంతతి వ్యక్తులను అరెస్టు చేసినట్టు అక్కడి అధికారులు వెల్లడించారు. అరెస్టయిన వారిలో జాతీయ దర్యాప్తు సంస్థ వెతుకుతున్న పంజాబ్‌కు చెందిన గ్యాంగ్‌స్టర్, మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ పవిత్తర్ సింగ్ బటాలా కూడా ఉన్నాడు. అతడికి నిషేధిత ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్‌తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. మిగిలిన ఏడుగురిని పంజాబ్‌కు చెందిన దిల్ ప్రీత్‌సింగ్, అర్ష్ ప్రీత్‌సింగ్, అమృత్పాల్ సింగ్, విశాల్, గుర్తజ్ సింగ్, మన్ ప్రీత్ రాంధావా, సరబ్జిత్ సింగ్‌గా గుర్తించారు. వీరందరికీ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉండొచ్చని భారత నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి.

కాలిఫోర్నియాలో కొంతమంది బెదిరింపులు, హింసకు పాల్పడుతున్నారని ఫిర్యాదు రావడంతో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వీరిని అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. నిందితుల నివాసాలపై దాడులు చేయగా.. పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి, ఆయుధాలు, బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అంతేకాకుండా వీరంతా అమెరికాలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించినట్టు గుర్తించినట్లు పేర్కొన్నారు. భారత్‌లో వీరిపై పలు కేసులు నమోదయినట్టు తెలుస్తోంది. దీంతో భారత్‌లోని ఎన్‌ఐఏ అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు.



# భారత్ జోక్యమే అసలు సమస్య!

### - చైనా భారత్ సంబంధానికి అదో ఆటంకం
### - దలైలామా వారసుడి ఎంపిక అంశంపై చైనా

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయం చైనా భారత్ సంబంధాలలో సమస్యగా మారిందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం పేర్కొంది. భారత్‌లోని కొందరు వ్యక్తులు దలైలామా వారసత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. భారత విదేశాంగ నిపుణులు టిబెట్‌కు సంబంధించిన సమస్యల సున్నితత్వాన్ని పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. దలైలామా పునర్జన్మ, వారసత్వం పూర్తిగా చైనా అంతర్గత వ్యవహారమని.. ఇందులో భారత్ కల్పించుకోవడం వల్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ చైనాలో తొలిసారి పర్యటించనున్నట్టు ఇటీవల ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యితో జైశంకర్ బీజింగ్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముందని తెలిపాయి. ఈ నేపథ్యంలో చైనా రాయబార కార్యాలయం నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడడం గమనార్హం.

దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో టిబెట్ బౌద్ధగురువు దలైలామాకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన ఇటీవల మాట్లాడుతూ.. చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని పేర్కొన్నారు. అది భారత్‌లో కూడా కావచ్చని వ్యాఖ్యానించారు. తన వారసత్వంపై నిర్ణయం తీసుకునే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు. అనంతరం దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా.. ఇటీవల దలైలామా పుట్టిన రోజు వేడుకలకు హాజరైన భారత కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టం చేశారు.

తెలుగు సినీ

# 'కోట' కూలిపోయింది!


- విలక్షణ నటుడు కోట కన్నుమూత..
- అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు
- సంతాపం ప్రకటించిన నరేంద్రమోదీ, చంద్రబాబు, వెంకయ్య
- కన్నీటి నివాళి అర్పించిన తెలుగు సినీ జగత్తు..



తెలుగు సినీ పరిశ్రమలో కోట శకాన్ని సృష్టించుకున్న నటుడు కోట శ్రీనివాసరావు (83) దివంగతులయ్యారు. వయోభారంతో కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు. 1942 జులై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో కోట శ్రీనివాసరావు జన్మించారు. 1968లో రుక్మిణిని వివాహం చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. కోట శ్రీనివాసరావు కుమారుడు ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ నాటకరంగంపై అభిమానం చూపిన కోట.. ఆ ఆసక్తితోనే సినిమా రంగంలోకి ప్రవేశించారు. తెలుగుతోపాటు, తమిళం, హిందీ, కన్నడ చిత్రాల్లో నటించారు. ఆయన నట జీవితంలో తొమ్మిది నంది పురస్కారాలు (ప్రతిఘటన (1985), గాయం (1993), తీర్పు (1994), లిటిల్ సోల్జర్స్ (1996), గణేష్ (1998), చిన్న (2000), పృథ్వీ నారాయణ (2002), ఆ నలుగురు (2004), పెళ్లైన కొత్తలో (2006)) అందుకున్నారు. 2012లో 'కృష్ణం వందే జగద్గురుమ్' సినిమాకు సైమా అవార్డు వరించింది. 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం లభించడం -కళారంగానికి ఆయన చేసిన సేవకు నిదర్శనం. 1999-2004 వరకు విజయవాడ తూర్పు నియోజకర్గ భాజపా ఎమ్మెల్యేగా పనిచేశారు. దర్శక నిర్మాత క్రాంతికుమార్.. వెండితెరపై కోట శ్రీనివాసరావుకు తొలి అవకాశం ఇచ్చారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగ్రేటం చేశారు. 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. 750కి పైగా చిత్రాల్లో నటించారు.

దిగ్గజ నటుడు రావు గోపాలరావు తరువాత తెలుగు సినిమా విలనిజానికి కొత్త అర్థం చెప్పిన విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు. రంగస్థల నటుడిగా ఎన్నో ఏళ్లపాటు అలరించిన ఆయన 'ప్రాణం ఖరీదు'తో వెండితెరకు ఎంట్రీ ఇచ్చారు. కెరీర్ ఆరంభంలో సహాయనటుడు, ప్రతి నాయకుడిగా విభిన్నమైన చిత్రాల్లో నటించి తెలుగు ప్రేక్షకుల్ని అలరించారు. సూపర్ స్టార్ కృష్ణ, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, మహేశ్‌బాబు, పవన్‌కల్యాణ్, సాయిధరమేజ్.. ఇలా టాలీవుడ్ అగ్ర, యువ హీరోలతో కలిసి పనిచేశారు. 'అహనా పెళ్ళంట!', 'ప్రతిఘటన', 'యముడికి మొగుడు', 'ఖైదీ నం:786', 'శివ', 'బొబ్బిలిరాజా', 'యమలీల', 'సంతోషం', 'బొమ్మరిల్లు', 'అతడు', 'రేసు గుర్రం'లాంటి ఎన్నో చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.



### అభిమానుల కన్నీటి వీడ్కోలు...

కోట శ్రీనివాసరావు పరమపదించారన్న సమాచారం తెలిసిన వెంటనే.. తెలుగు సినిమా అభిమానులు కడపటి చూపు కోసం పెద్దఎత్తున ఆయన నివాసానికి చేరుకున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట శ్రీనివాసరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య నటుడు కోట అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసంనుంచి మహాప్రస్థానం వరకూ అంతిమ యాత్ర నిర్వహించారు. యాత్రలో పెద్దఎత్తున అభిమానులు పాల్గొని నివాళి అర్పించారు. అనంతరం కుటుంబసభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## దిగ్గజ నటుడికి దిగ్గజాల నివాళి!

*- సంతాపం ప్రకటించిన నరేంద్రమోదీ, చంద్రబాబు, వెంకయ్య*



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని ప్రధాని నరేంద్రమోదీ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. "కోట శ్రీనివాసరావు మరణం బాధాకరం. సినిమారంగంలో ఆయనకున్న ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞతో ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుంటారు. తన అద్భుతమైన ప్రదర్శనలతో కొన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో ముందుండటమే కాకుండా పేదల అభ్యున్నతికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఓం శాంతి" అని ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

### శాశ్వతంగా గుర్తుండిపోయే నటుడు

ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతికి ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరణం విచారకరమన్నారు. సుమారు నాలుగు దశాబ్దాలపాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని తెలిపారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటుగా అభివర్ణించారు. 1999లో విజయవాడనుంచి కోట శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు. ఆయన కుటుంబీకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### సంస్కారమున్న నటుడిని కోల్పోయాం: వెంకయ్యనాయడు

కోట శ్రీనివాసరావు మరణం బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు అన్నారు.

### తెలుగు భాష.. యాస తెలిసిన నటుడు: పవన్ కల్యాణ్

"విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష .. యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. పిసినారిగా,క్రూరమైన విలన్‌గా,మధ్య తరగతి తండ్రిగా, అల్లరి తాతగా.. ప్రతి పాత్రలో ఒదిగిపోయారు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను" అన్నారు. కోట శ్రీనివాసరావు మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఆయన మృతి సినీరంగానికి తీరని లోటుగా అభివర్ణిస్తూ.. కోట శ్రీనివాసరావు కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ సీఎం, భారాస అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేస్తూ.. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడని అభివర్ణించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ.. కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించార. "లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' తో ఇద్దరం సినిమా కెరీర్ ప్రారంభించాం. తర్వాత వందలాది చిత్రాల్లో విలక్షణ నటనతో ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలచిన వ్యక్తి. కోటలాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"నని చిరంజీవి పేర్కొన్నారు. సినీ పరిశ్రమ 'కోట' కూలిపోయిందని సీనియర్ నటుడు, రచయిత తనికెళ్ల భరణి దివంగత కోట శ్రీనివాసరావుకు నివాళి అర్పించారు. కోట శ్రీనివాసరావుతో తనకు సుదీర్ఘ అను బంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటూ.. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. "కోట శ్రీనివాసరావు లేరనే విషయాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని సీనియర్ నటుడు బ్రహ్మానందం అన్నారు. నటన ఉన్నంత కాలం కోట ఉంటారన్నారు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తితో దాదాపు 4 దశాబ్దాల పాటు కలిసి పనిచేశానన్నారు. కోటకు నివాళి ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు బ్రహ్మానందం. "కోట శ్రీనివాసరావు లేరన్న వార్త కలచివేసింది. ఆయన తెలుగు సినిమా లెజెండ్. విలక్షణ నటుడు. లక్ష్మీపతి, గురు నారాయణ, సాంబశివుడు, తాడి మట్టయ్య.. ఇలా తాను ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకూ ప్రాణం పోశారు. ఓ శకం ముగిసింది. ఓ శాంతి" అంటూ నారా రోహిత్ తన పోస్టులో నివాళి ప్రకటిస్తూ విచారం వ్యక్తం చేశారు.

## ఆ రెండే దక్కలేదు!

40ఏళ్ల సుదీర్ఘ సినీ జీవితాన్ని చూశారు కోట శ్రీనివాస రావు. ఏ సినిమా రంగం తనకు నిండైన జీవితాన్నిచ్చిందో.. ఆ రంగానికి అంకితమైపోయిన కారణంగానే జీవితంలో రెండు కోల్పోయానని ఆత్మీయుల వద్ద కోట శ్రీనివాస రావు అంటుండేవారు. తన జీవితంలో కోల్పోయిన విషయాలు రెండే రెండంటూ ఓ సందర్భంలో గుర్తు చేసుకుని అంశాలివి. "నా మొత్తం జీవితంలో కోల్పోయిన విషయాలు రెండున్నాయి. ఒకటి సరైన సమయంలో కుటుంబంతో గడపలేకపోయాను. షూటింగ్స్ బిజీ కారణంగా నెలకో, రెండు నెలలకో ఓసారి ఇంటికి వెళ్లిన సందర్భాల ఎక్కువ. నాకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. తండ్రిగా.. పిల్లల చిన్నతనంలో అచ్చట ముచ్చట పెద్దగా చూసుకుంది లేదు. వారిని వెనకుండి నడిపించిందీ లేదు. అయినా నా పిల్లలు బాగా చదువుకుని బుద్ధిమంతులవ్వడం కళామతల్లి కల్పించిన అదృష్టమేమో. రెండోది- పూర్ జనరల్ నాలెడ్జ్. పొద్దున్న ఐదింటికో, ఆరింటికో వెళ్తే.. ఇంటికి చేరేసరికి అర్ధరాత్రి అయ్యేది. ప్రపంచంలో ఏం జరుగుతుంధో ఏనాడూ పట్టించుకోలేదు. అవి గుర్తుకొచ్చినపుడు నాలో నేను ఏడుస్తుంటా. నా జీవితం ఎలా అయిపోయిందంటే అప్పుడు తినడానికి టైమ్ లేదు. ఇప్పుడు తిందామంటే తినలేను. అప్పట్లో ఎవరు ఏం చేసేవారో కూడా తెలిసేది కాదు. పుట్టినరోజులు, పెళ్లిరోజులు.. ఏవీ పట్టేవి కావు. ఎవరికైనా టైమ్ వస్తే టైమ్ ఉండదని అర్థమైంది. ఆ రోజులు అలా గడిచిపోయాయి"

"నా కొడుకు మరణం భరించలేని బాధను మిగిల్చింది. ఆత్రేయగారు అన్నట్టు.. 'అనుకున్నామని జరగవు అన్నీ.. అనుకోలేదని ఆగవు కొన్ని' అనుకుంటూనే గడిపేశాను. ఈ వయసులో పితృశోకం భరించవచ్చు, పుత్రశోకం భరించలేం. తండ్రిగా ఆ బాధను అనుభవిస్తున్నాను. ఈ దుఃఖాన్ని ఎవరూ పూడ్చలేరు. దేవుడు ఈ కష్టం ఇచ్చాడని ఏడుస్తూ కూర్చుంటే నన్ను నమ్ముకున్నవాళ్లేమై పోతారు. ఎలాగూ తప్పదు కాబట్టి.. నడిపించాలి అంతే" అని దుఃఖాన్ని ఆపుకొంటూ కోట బాధపడ్డారు.